కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
ఆదివారం 11 ఫిబ్రవరి 2024 10పేజీలు



# బడ్జెట్ సాక్షిగా హామీల అమలుపై చేతులెత్తేసిన కాంగ్రెస్

## బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

సూర్య మేడిపల్లి

- ఎన్నికల హామీల అమలు రూ.5 లక్షల కోట్లకుపైగా నిధులు కావాలే
- బడ్జెట్ కేటాయింపులు రూ. 53 వేల కోట్లు ఏ మూలకు సరిపోతాయి?
- రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ ఇక లేనట్లే
- కౌలు, వ్యవసాయ రైతులకు సాయం గాలికొదిలేశారు
- బీసీలను దారుణంగా మోసం చేసిన కాంగ్రెస్
- మోదీని మళ్లీ ప్రధాని చేయడమే లక్ష్యంగా ప్రజాహిత యాత్ర
- జగిత్యాల జిల్లా మేడిపల్లిలో ప్రజాహిత యాత్ర ప్రారంభం

2లో





# ఇటుక బట్టీలో దారుణం

## - నిర్లక్ష్యంతో ఇద్దరు కార్మికుల మృతి

- సమయానికి అందని చికిత్స, - ఆసుపత్రిలో మరో 17మంది కార్మికులు
- పట్టించుకోని ఇటుకబట్టీ యాజమాన్యం - గౌరేడ్డి పేటలోని ఎమ్ఎస్ఆర్ ఇటుక బట్టీలో ఘటన

సూర్య- పెద్దపల్లి రూరల్

మండలంలోని గౌరేడ్డి పేటలోని ఎమ్ఎస్ఆర్ ఇటుక బట్టీలో వలస కార్మికులు అస్వస్థత గురై ఇద్దరు కార్మికులు మృతిచెందారు. ఇటుక బట్టిలో పనిచేస్తున్న కార్మికులు కలుషిత ఆహారం తిని అస్వస్థకు గురైనారు. వారిని పెద్దపల్లి ఆస్పత్రికి (మిగతా 2లో)





# నాణ్యమైన ఓటరు జాబితాయే లక్ష్యం

## - కలెక్టర్ అనురాగ్ జయంతి



- డూప్లికేట్, పుట్టిన తేదీ తప్పులు సవరించాలి
- మీ సేవ అప్లికేషన్స్ పెండింగ్‌లో ఉండవద్దు

సూర్య రాజన్న సిరిసిల్ల

నాణ్యమైన ఓటరు జాబితాయే లక్ష్యంగా ముందుకు వెళ్లాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. ఓటరు జాబితాలో సవరణలు, మీ సేవ అప్లికేషన్లు పెండింగ్, కోర్టు కేసులు, ప్రభుత్వ భూముల వివరాల పై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లోని వీడియో కాన్ఫరెన్స్(వీసీ) హాల్ నుంచి జిల్లాలోని ఆర్డిఓలు, తహసీల్దార్లతో మాట్లాడారు. ఓటరు జాబితాలో డూప్లికేట్ ఓట్, పుట్టిన తేదీ తప్పుగా పడిన వారి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఫామ్ -7 తీసుకొని సవరణలు చేయాలని, వాటిని ఆన్లైన్లో ఈ నెల 15 వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితాలో నాణ్యమైన సమాచారం ఉండడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం కులం, ఆదాయం, ఇతర సర్టిఫికేట్ల (మిగతా 2లో)

# గ్రామీణ వైద్యానికి.. జాతీయ గుర్తింపు

- ఐదేళ్లలో జిల్లాలో 18 పల్లె దావాఖానాల ఎంపిక
- ఏటా లక్షన్నర మౌలిక వసతుల కల్పనకు నిధుల మంజూరు
- పల్లె వైద్యం పట్ల ప్రజలకు భరోసా నింపుతున్న వైద్య సిబ్బంది

సూర్య,రాయికల్



నాడు నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు.. అన్న నానుడిని చెరిపివేస్తూ,నేడు పల్లె దావకాన ముద్దు.. పోదాం పదా బిడ్డ అంటూ పల్లె ప్రజలు ప్రభుత్వ వైద్యం కోసం పల్లె దవాఖానాల్లో బారులు తీరుతున్నారు.ఓపక్క ప్రభుత్వ పథకాలు, మరోపక్క వైద్య సిబ్బంది సమిష్టి కృషితో పల్లె దావాఖానాలు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాయి. జిల్లాలో గత ఐదేళ్ల నుండి 18 పల్లె దావకానాలు జాతీయ స్థాయి గుర్తింపు పొంది మౌలిక వసతుల కల్పన కోసం నిధులు కేటాయించబడి పల్లె ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నాయి.జగిత్యాల జిల్లాలో జగిత్యాల పట్టణ ఆసుపత్రి తో పాటు, రాయికల్, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం, కథలాపూర్, కొడిమ్యాల, మేడిపల్లి,పెగడపల్లి తదితర మండలాల్లోని 18 పల్లె దావకానాలు జాతీయ గుర్తింపు పొందాయి. గ్రామీణ పల్లె దావకానాలు జాతీయస్థాయిలో గుర్తింపు పొందాలంటే ఏడు నుండి ఎనిమిది రకాల

(మిగతా 2లో)





# బండి పాదయాత్ర కేవలం ఓట్ల కోసమే

**- ఐదు సంవత్సరాలలో నియోజకవర్గ అభివృద్ధికి ఎన్ని నిధులు తెచ్చారు - జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

బండి పాదయాత్ర కేవలం ఓట్ల కోసమే..ఐదు సంవత్సరాలలో నియోజకవర్గ అభివృద్ధికి ఎన్ని నిధులు తెచ్చారో తెలపాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం నగరంలోని ప్రెస్ భవన్ లో పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఒకపక్క ఢిల్లీలో పార్లమెం టు సమావేశాలు జరుగుతుంటే కరీంనగర్ యం.పి బండి సంజయ్ మాత్రం నియోజకవర్గ సమస్యలను గాలికి వదిలేసి పాదయాత్ర పేరుతో సానుభూతి రాజకీయాలకు తెరలేపారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్ని మండలాలు ఉన్నాయో కూడా చెప్పలేని అసమర్థ నాయకుడు, వ్యక్తిగత



ప్రయోజనాల కోసం పాదయాత్రలు చేయడం తప్ప నియోజకవర్గ అభివృద్ధిపై ఆయనకు ఎలాంటి చిత్తశుద్ధి లేదని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఐదు సంవత్సరాలలో ఎన్ని నిధులు ఖర్చు చేశారో ఎన్ని రోజులు పార్లమెంటు ఉభయ సభలో పాల్గొ న్నారో, పార్లమెంట్ సాక్షిగా ఏ సమస్యలను లేవనెత్తినారో నియోజకవర్గ ప్రజలకు చెప్పాలని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే భగవంతుని పేరుతో రాజకీయాలు చేసే బండి సంజయ్ కరీంనగర్, వేములవాడ, కొండగట్టు దేవస్థానాల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి అయినా నిధులు తెచ్చారా అని ప్రశ్నిస్తున్నాం. ఓట్ల కోసం మాత్రమే పాదయాత్రలు చేయడం తప్ప ఏనాడూ ప్రజల బాధలు తెలుసుకునే ప్రయత్నం చేయలేదని అన్నారు. ఈ సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షులు మడుపు మోహన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రహ్మాత్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు రామిడి రాజిరెడ్డి, కంకణాల అనిల్ కుమార్, బాలబద్రి శంకర్, మహమ్మద్ ఆమేర్, పరుశురాం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పివి కి భారత రత్న... తెలుగు వారికి కీర్తి పతాక

**సూర్య, హుజురాబాద్**



మాజీ ప్రధాని, తెలంగాణ ముద్దుబిడ్డ, బహుభాషా కోవిదుడు, ఆర్థిక సంస్కరణల పితామహుడు పివి నర్సింహారావు కి భారత రత్న ను ఇవ్వడం తెలుగు వారికి కీర్తి పతాక లాంటిదని ఎన్.జి.వో పివి సేవా సమితి నాయకులు అన్నారు. శనివారం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో వారు స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తను చేసిన ఆర్థిక సంస్కరణలతో దేశం ఆర్థికంగా ఎంతో ఎదిగిందన్నారు. అలాగే హుజురాబాద్ ని పివి పేరుతో జిల్లా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పివి సేవా సమితి అధ్యక్షులు తూముల వెంకట్ రెడ్డి, సెక్రటరి బి. మనోజ్, మాసాడి ముత్యం రావు, రాజేంద్రప్రసాద్ తో పాటు డాక్టర్ బి. రామలింగారెడ్డి, డాక్టర్ విద్యాసాగర్, టి. మాధవ రావు, కె. శ్రీహరి, బి. సురేష్ గౌడ్, ఎం. కన్నయ్య, ఆర్. తిరుపతి రెడ్డి, ఏ. సమ్మయ్య, పి. స్వామి, ఏ. చంద్ర శేఖర్, రమేష్, రామచందర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోకి గ్రంథాలయం మార్పు

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో శాఖా గ్రంథాలయం అద్దె భవనంలో గత 12 సంవత్సరాల నుంచి ఉండేదని, రోడ్డు విస్తరణలో భాగంగా పాఠకుల కోరిక మేరకు అడిషనల్ కలెక్టర్ ఆదేశాల మేరకు శాఖ గ్రంథాలయంలోని పుస్తకాలను, ఫర్నిచర్ ని ప్రభుత్వ పాఠశాల భవనంలోకి పాఠకుల కోసం మార్చడం జరిగిందని వీణవంక లైబ్రేరియన్ కనక మహాలక్ష్మి పేర్కొన్నారు. కావున పుస్తక ప్రియులు, ప్రతిదిన పాఠకులు దీనిని గమనించి ప్రభుత్వ పాఠశాలలో నడిపిస్తున్న గ్రంథాలయాన్ని అధిక సంఖ్యలో సందర్శించాలని కోరారు. గ్రూప్స్ కు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులు, స్కూల్ విద్యార్థులు, కాలేజీ విద్యార్థులు, రోజువారి న్యూస్ పేపర్ రీడర్స్ రాగలరని, సంబంధిత అన్ని రకాల పుస్తకాలు, న్యూస్ పేపర్స్ అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

## దుర్శేడ్ లో మహాలక్ష్మి పథకం దరఖాస్తుల పరిశీలన,

**సూర్య,కరీంనగర్ రూరల్**



కరీంనగర్ రూరల్ మండలంలోని దుర్శేడ్ గ్రామంలో శనివారం మహాలక్ష్మి పథకం దరఖాస్తులను అధికారులు పరిశీలించారు, ఈ సందర్భంగా ఎంపీఓ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం కింద 500 రూపాయలకే ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ అందించనున్న నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజాపాలన దరఖాస్తుల విచారణ చేపట్టామన్నారు, విచారణ టీములు ప్రజల గ్యాస్ ఏజెన్సీ పేరు, వినియోగ దారుని నెంబర్, రేషన్ కార్డు నెంబర్ వంటి వివరాలను నమోదు చేసి ఆన్లైన్లో నమోదు చేసినట్లు తెలిపారు,అలాగే ఎలక్ట్రిసిటీ అధికారులు గృహ జ్యోతి 200 యూనిట్ల ఫ్రీ పథకం సంబంధించి మీటర్ల నెంబర్లు ఆన్లైన్ నమోదు చేశారు,ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి,గ్రామ మాజీ ఉపసర్పంచ్ సుంకిశాల సంపత్ రావు అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు,

## దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలి

**- గోడ పోస్టర్ ఆవిష్కరణ**

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో మండల సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 16న జరిగే దేశవ్యాప్త కార్మికుల సమ్మె ను జయప్రదం చేయాలనే గోడ పోస్టర్ ను శనివారం మండల సిఐటియు మండల కన్వీనర్ పిల్లి రవి యాదవ్, జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చెప్పేది ఒకటి... చేసేది మరోకటని, ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని, నల్ల ధనాన్ని వెనెక్కి తీసుకొస్తామని, కుటుంబానికి 15 లక్షలు పంపిణీ చేస్తామని, 44 కార్మికుల చట్టాలను, రైతు వ్యతరేక విధానాలను, పెట్టుబడి దారులకు అనుకూలంగా నిలిచినందుకు నిరసనగా చేపట్టే సమ్మెను విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్ డి. వెంకటేష్, మండల నాయకులు తడిగొప్పుల రాజయ్య, మంత్రి రవి, శంకర్, రాజయ్య, రమేష్, సదానందం, మల్లయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను పరిష్కరించే వారినే ఎన్నుకోవాలి

**- మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్**

**సూర్య, హుజురాబాద్**



ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే, ఉద్యోగుల కోసం పనిచేసే నాయకులను ఎన్నుకోవాలని బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో గెజిటెడ్ ఉద్యోగుల సంఘంలో పనిచేసిన ఏ నాయకునికి కూడా ఇప్పుడు జరగబోయే ఎన్నికలలో వారిని ఎన్నుకోకూడ దనీ అన్నారు. అలాంటి వ్యక్తులు మళ్లీ వచ్చినట్టయితే గెజిటెడ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావు కనుక ఇప్పటికైనా గెజిటెడ్ ఉద్యోగులు కళ్ళు తెరిచి నీతి నిజాయితీతో గెజిటెడ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు పని చేసే నాయకులకు ఎన్నుకోవాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అధికారులు తప్పనిసరిగా అమలు జరిగే విధంగా చూసుకునే బాధ్యత మనదేనని అన్నారు. ప్రభుత్వం ఉద్యోగుల పట్ల అనుకూలంగా ఉందని అన్నారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కానున్న ఎమ్మెల్సీ బల్మూరి

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని మామిడాలపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం జరిగే శ్రీ వెంకటేశ్వర స్వామి 12వ వార్షిక బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట నర్సింగా రావు హాజరవుతున్నట్లు మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎన్నికల హామీలను విస్మరించే బడ్జెట్

**- బిజెపి సీనియర్ నాయకులు పి. సుగుణాకర్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అధికారంలోకి వస్తే 6 గ్యారెంటీలతో పాటు అనేక హామీలను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటి అమలుకై బడ్జెట్లో తగు కేటాయింపులు చేయలేదని బిజెపి సీనియర్ నాయకులు పి. సుగుణాకర్ రావు అన్నారు. ఎన్నికల హామీలు నీటి మూటలేనని నిరూపితమైంది. వ్యవసాయం, మౌలిక సదుపాయాలు, గృహ నిర్మాణము, యువతకు కేటాయింపులు నామమాత్రమే అని అన్నారు. ఈ బడ్జెట్ తో కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు కావాని చెప్పకనే చెప్పారని అన్నారు.

## ఓబీసీ జాతీయ సదస్సులో పాల్గొన్న జిల్లా బీసీ నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




ఢిల్లీ లో నిర్వహించిన ఓబీసీ జాతీయ సదస్సులో కరీంనగర్ నుండి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు ,ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ,రాష్ట్ర ప్రచార కార్యదర్శి జీస్ ఆనంద్ లు పాల్గొన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఓబీసీ జాతీయ మహా సభలో జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీ కుల జనగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బీసీ జనాభా దామాషా ప్రకారం చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్లు అమలు చేయాలని కేంద్రానికి విన్నవించారు. కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని అన్నారు. మహిళా బిల్లులో బీసీల వాట స్పష్టంగా చేర్చాలని డిమాండ్ చేశారు. దేశంలో జంతువుల లెక్కలు తేల్చాలని కేంద్ర ప్రభుత్వం జిఓ విడుదల చేసిందని కానీ ఎన్నో సంవత్సరాలుగా బీసీల జనగణన చేపట్టాలని డిమాండ్ ను పట్టించుకోవడం లేదని ఎద్దేవా చేశారు. జాతీయ యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా కనకాల శ్యామ్ కుర్మా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. అన్ని రాష్ట్రాల నాయకులు శ్యామ్ కుర్మాని సన్మానించారు.

## అల్గునూర్ లో గావ్ చలో అభియాన్ కార్యక్రమం

**సూర్య తిమ్మాపూర్**



రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి,ఎంపి బండి సంజయ్ కుమార్ ఆదేశాల మేరకే గావ్ చలో అభియాన 8వ డివిజన్ అల్గునూర్ లో చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా గ్రామ కన్వీనర్ తోర్తి సంతోష్ అధ్వర్యంలోనిర్వహించిన బూత్ కమిటీ సమావేశానికి ప్రవసి కార్యకర్త , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. బూత్ స్థాయి మీటింగ్ అనంతరం కార్యకర్తలతో భోజనం చేసి, ఇక్కడే నిద్ర చేయడం జరిగింది. మరుసటి రోజు ఉదయం ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ యువజన సంఘాలు, యువత, రైతు సంఘాలు, స్వచంద్ద సంస్థల ప్రతినిధులను, క్రీడకారులను, కేంద్ర ప్రభుత్వ లబ్ధిదారులను, ఇటీవల పార్టీ లో చేరిన వారిని, పంచాయతీ స్థానిక సంస్థలు, సహకార సంఘంల ప్రజా ప్రతినిధులను ముఖ్యంగా మహిళలను, యువతను కలిసి బీజేపీ యొక్క సిద్ధాంతాలను, కేంద్ర ప్రభుత్వ పథకాలను వారికి వివరించి, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అధికారంలోనికి రావడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నర్సయ్య, రేశవేని అనిల్, రాకేష్, మని మహర్షి, నరేష్, పవన్ కళ్యాణ్, శ్రీనివాస్, బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బందు చేసిన రోడ్డు ను పరిశీలించిన అధికారులు

**సూర్య గన్నేరువరం**



గన్నేరువరం మండల పరిధిలోని చీమలకుంటపల్లి నుండి రాజీవ్ రహదారి దేవక్కపల్లి వెళ్లే రోడ్డు ను బందు చేయడంతో ప్రయాణీకులకు, ప్రజలకు, రైతులకు ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు బామండ్ల రవీందర్ పలుమార్లు అదికారుల దృష్టి కి తీసుకొని పోయి వినతి పత్రాలు అందజేశారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో అధికారులు శనివారం బందు చేసిన రోడ్డు ను పలువురు రైతుల ఆద్వర్యంలో పరిశీలించారని, తెలిపారు. రైతులు రమేష్, తిరుపతి, వెంకన్న, మల్లేశం, ఆంజనేయులు, రమేష్ తదితర రైతులు ఉన్నారు.

# ఈనెల 16న భారత్ బంద్‌ను విజయవంతం చేయండి

**సూర్య -కోరుట్ల**



కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక పాలనకు నిరసనగా ఈనెల 16న దేశవ్యాప్తంగా రైతులు ,కార్మికులు ,ఉద్యోగులు ప్రజానికం అందరూ భారత్ బంద్ పిలుపును జయప్రదం చేయాలని జాయింట్ వామపక్షకార్మిక సంఘాలు పిలుపునిచ్చారు. శనివారం సి ప్రభాకర్ భవన్లో కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె భారత్ బంద్ కు సన్నాహక జిల్లా సదస్సు జరిగింది. కార్మిక సంఘాల నేతలు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న 44 చట్టాలను నాలుగు కోడ్లుగా విభజించి పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగామారుస్తుందనరు.కేంద్ర ప్రభుత్వం 10 ఏండ్ల కిందట నుండి అధికారంలోకి వచ్చి చేసింది ఏమీ లేదన్నారు. విదేశాల నుండి నల్లధనం తిరిగితెప్పిస్తామని మోసం చేశారని నోట్లను రద్దుచేసి పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి సామాన్య మధ్యతరగతి ప్రజలపై పెనుబారం మోపాడని విమర్శించారు. కనీస వేతన జీవోలు కనీస పెన్షన్లను వెంటనే సవరించాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానం రద్దు చేసి ,కార్మికులను పర్మినెంట్ చేయాలని, కేంద్రంలోని అన్ని రంగాల స్కీం వర్కర్స్ అయినా బీడీ, అంగన్వాడీ ,మధ్యాహ్న భోజన కార్మికులు ,ఆశా వర్కర్స్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలనిహమాలి, మున్సిపల్, గ్రామపంచాయతీ సిబ్బందికి ఈఎస్ఐ ,పిఎఫ్ బీమా పెన్షన్ లాంటి సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ జిల్లా సదస్సులో జాతీయ రాష్ట్ర కార్మిక సంఘాల నేతలు టేకుమల్ల సమ్మయ్య ,సుతారి రాములు ,ఎండి ముక్కురం ,చౌదరి, జిందం ప్రసాద్ ,చింత భూమేశ్వర్ ,కొక్కుల శాంత గాజంగి, రాజేశం, గంగాధర్ ,లక్ష్మి వెన్న మహేష్ ఎండి ఉస్మాన్, కిరణ్, శ్రీగాళ దేవదాస్ ,ఎన్నం రాధా, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.




## కువైట్ కాంగ్రెస్ నాయకురాలికి అభినందన

**- ఐఎల్ఓ హక్కుల పుస్తకం బహుకరణ**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి), ప్రవాస భారతీయుల విభాగం (ఎన్నారై సెల్), కువైట్ కో-కన్వీనర్ గా ఇటీవల నియమితులైన కళ్యాణి చొప్పల ను తెలంగాణ గల్ఫ్ కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, టిపిసిసి ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి శనివారం హైదరాబాద్ లో అభినందించారు. ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐఎల్ఓ) వారు ప్రచురించిన వలస కార్మికుల హక్కుల పుస్తకాన్ని ఈ సందర్భంగా వారు ఆమెకు బహుకరించారు. సింగిరెడ్డి నరేష్ రెడ్డి మాట్లాడుతూ గల్ఫ్ వలస కార్మికుల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని, ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ అనేది తాత్కాలిక బడ్జెట్ కాబట్టి రెండు మూడు నెలల్లో ప్రవేశపెట్టే పూర్తి స్థాయి బడ్జెట్ లో ప్రభుత్వం తగిన నిధులు కేటాయిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భారత ప్రభుత్వం ప్రవాసీ భారతీయ బీమా యోజన అనే రూ.10 లక్షల ప్రమాద బీమా పథకంలో సహజ మరణాన్ని కూడా చేర్చాలని కోరారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సిద్దార్థ స్కూల్ విద్యార్థిని

**సూర్య, కోరుట్ల**



జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా పలు విభాగాల్లో నిర్వహించిన పోటీలకు జిల్లా నుండి 12 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. కాగా పెయింటింగ్ విభాగం నుండి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనుటకు పట్టణంలోని సిద్ధార్థ హైస్కూల్ లో చదువుతున్న అల్లె హర్షిత ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ బాలాజీ దామోదర్ తెలిపారు. కాగా జిల్లా సైన్స్ అధికారి బాజోజి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో ఒక్కో విభాగం నుండి ముగ్గురు చొప్పున 12 మందిని, న్యాయనిర్ణేతలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన హర్షితను ఈ సందర్భంగా కరస్పాండెంట్ దామోదర్, ఉపాధ్యాయులు పలువురు అభినందించారు.

## భక్తి శ్రద్దలతో పోచమ్మ తల్లికి చలి బోనాలు

**సూర్య జగిత్యాల టౌన్**



జగిత్యాల పట్టణంలోని చిలుక వాడలో చెరువు కట్ట వద్ద గల వరాల పోచమ్మ తల్లికి శనివారం భక్తులు భక్తి శ్రద్దలతో చలి బోనాలు సమర్పించారు. తెల్లవారు జాము నుండి భక్తులు పోచమ్మకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు సంకోజి లింగమూర్తి భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు. భక్తులు పోచమ్మకు చలి బోనాలు సమర్పిస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయన్నారు. ఆలయంలో నిత్య పూజలు కొనసాగుతున్నాయని వివరించారు

## బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు ఉపాధి పని కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కరపత్రం ఆవిష్కరణ

**సూర్య ఎండపల్లి**



బిజెపి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు ఉపాధి హామీ పని కార్మికులతో సంఘ సీనియర్ నాయకులు భూతం సారంగపాణి, మాట్లాడుతూ గతంలో ఉపాధి హామీ పనిలో ఏమైనా ప్రమాదం జరిగిన కూలి కట్టిస్తూ హాస్పటల్ ఖర్చులు అందజేసే వాళ్లు, ఇప్పుడు ఇలాంటి సౌకర్యాలు తీసివేశారు. పనిచేయడానికిగుణపాలు పారలు గంపలు మంచినీటి సౌకర్యం ఇలాంటి సౌకర్యాలు మనకు కల్పించాలి కానీ ఇవేవీ ఇప్పుడు మనకు కల్పించడం లేదు అన్నారు. అలాగే ఉపాధి హామీ ప్రారంభించినప్పుడు లక్ష 18 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించారు దాదాపు అప్పుడు 45 కోట్ల మంది పనిచేశారు. ఈ బడ్జెట్లో 60 వేల కోట్ల కు తగ్గించారు. ఇలా చేస్తూ ఉపాధి హామీ పూర్తిగా తొలగించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు. అందుకే ప్రజావ్యతిరేక విధానాల కు నిరసనగా ఫిబ్రవరి 16 న గ్రామీణ ఉపాధి పని కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలబంధు సమ్మెను జయప్రదం చేయాలని శనివారం కొత్తపేట గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కరపత్రంఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాని శారద లక్ష్మీ, మొగిలి సీనియర్ నాయకుడు, భూతంసారంగపాణి ,పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా వినియోగించుకోవాలి

**సూర్య జగిత్యాల**



కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా వినియోగించు కోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా బోగ శ్రావణి అన్నారు. "గావ్ చలో బస్తీ చలో" అభ్యన్ కార్యక్రమంలో భాగంగా శనివారం సారంగాపూర్ మండలం లచ్చకపేట గ్రామంలో ప్రవాసి కార్యకర్తగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షులు జే పి నడ్డా పిలుపుమేరకు"గావ్ చలో బస్తీ చలో" అభ్యాన్ కార్యక్రమంలో భాగంగా సారంగాపూర్ మండలం లచ్చక్క పేట గ్రామంలో పాల్గొని గ్రామంలోని వివిధ సంఘ నాయకులు అంగన్వాడి టీచర్స్, మహిళ సంఘ సభ్యులను కలిశామన్నారు. ఆదర్శ రైతు, పాడి రైతులను కలిసి కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి వివరించి గ్రామంలోని సమస్యలుస్థితిగతుల గురించి చర్చించామని తెలిపారు. గ్రామంలోని బూత్ కమిటీ సభ్యులతో కలిసి కమిటీ మీటింగ్ లో పాల్గొని బూత్ కమిటీ కార్యకర్తలతో కలిసి ముచ్చటించినట్టు వివరించారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ సంస్కరణలు, ప్రభుత్వ పథకాలు,సంక్షేమ పథకాల పై చర్చ మండలం లోని సమస్యలు గ్రామాల్లో భాజపా పటిష్టత స్థితి గతులు కేంద్ర ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు వంటి ముఖ్యమైన అంశాలపై చర్చించడం, సుస్థిర వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం, ఉపాధి అవకాశాలను కల్పించడం, గ్రామస్థులతో నేరుగా సంబంధాలు ఏర్పరచుకోవడం, వారి మనోవేదనలను పరిష్కరించడం ద్వారా అట్టడుగు స్థాయిలో పార్టీ ఉనికిని బలోపేతం చేయడం కూడా ఈ కార్యక్రమం లక్ష్యం అనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంగపూర్ మండల యువ మోర్చా అధ్యక్షులు దిటి వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దల గంగరాజు, బూత్ అధ్యక్షులు భూమేష్, వెంకట్ రెడ్డి, రాకేష్, చెట్లపెల్లి భాస్కర్, బొడ్డుపల్లి రాజు, ఎగే రాజు, దామెర జీవన్, గోపిన వేణి సంతోష్, లెక్కల సందీప్,సరిత,నీరజ,రమ,రజిత, యమునా, లత నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ నియామకం

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని రామాజీపేట్ గ్రామంలో శనివారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు దొబ్బల వేణు ఆధ్వర్యంలో కార్యకర్తలు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జగిత్యాల డివిజన్ అధ్యక్షులు నక్క సతీష్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ను గ్రామ గ్రామాన బలోపేతం చేయడంలో భాగంగా గ్రామ కమిటీలు నియమించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులుగా కండ్లపెల్లి నరేష్ ,ఉపాధ్యక్షులుగా కండ్లపల్లి సాయికుమార్, ప్రధాన కార్యదర్శిగా మారంపల్లి రాజశేఖర్,కార్యవర్గ సభ్యులుగా బెక్కెం మనోజ్,బెక్కం సుశాంత్, కండ్లపల్లి అనిల్,మారంపల్లి నరసయ్య,లను నియమిస్తూ నియాకపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బెక్కెం వెంకటేష్,సీనియర్ నాయకులు పాలెపు బాలరాజు,రాజు,ప్రశాంత్,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## రక్త దానం చేసిన కోరుట్ల సేవాదల్ సభ్యుడు

**సూర్య, కోరుట్ల టౌన్**



పట్టణంలోని ప్రవీణ్ నర్సింగ్ హోమ్ లో చికిత్స పొందుతున్న మన్నెగూడెం గ్రామానికి చెందిన గంగుబాయి అనే మహిళకి అత్యవ సరంగా రక్తం అవసరం అని తెలుపగా ల్యాబ్ టెక్నీషియన్ రుద్ర సురేష్ కోరుట్ల సేవాదల్ అధ్యక్షుడు పుప్పాల నాగరాజుకు సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించిన నాగరాజు పట్టణానికి చెందిన రాధారపు మనోజ్ చేత రక్త దానం చేయించారు. రక్త దానం చేసిన మనోజ్ ను ఈ సందర్భంగా డాక్టర్ జీవన్ కుమార్, హాస్పిటల్ సిబ్బంది, రోగి బంధువులు అభినందించారు.

## బల్దియా వాహనానికి యాక్సిడెంట్

**సూర్య జగిత్యాల అర్బన్**



స్థానిక జగిత్యాల పట్టణంలోని మునిసిపల్ కార్పొరేషన్ లో పారిశుద్ధ్య వాహనం డ్రైవర్, పారిశుద్ధ్య సహాయకునిగా పనిచేస్తున్న డ్రైవర్ నాగరాజు లేబర్ కళ్యాణ్‌లకు TS02 FF 1951 అనే నెంబర్ గల వాహనం వేగంతో అదుపు తప్పి చెత్తను సేకరించే వాహనానికి ఢీ కొట్టడం వలన క్షతగాత్రులు అయ్యారు. విషయం తెలిసిన మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ సిబ్బంది కౌన్సిలర్లు ప్రభుత్వాసుపత్రికి చేరుకొని క్షతగాత్రులను పలకరించి వారి ఆరోగ్యం కోలుకునేలాగా మెరుగైన వైద్యాన్ని సమకూర్చుతామని ధైర్యం చెప్పి ,ఢీ కొట్టిన ప్రైవేటు వాహనానిపై సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## పి.వి.కి భారతరత్న పట్ల హర్షం

**సూర్య జగిత్యాల**

మాజీ ప్రధానమంత్రి, బహుభాషా కోవిదుడు, సాహితీ శికరం పి.వి. నర్సింహారావు కు భారత ప్రభుత్వం భారత రత్న బిరుదు పట్ల తెలుగు సాహిత్య రంగానికి విశేష ప్రాచుర్యం లభించిందని ఇది ప్రపంచ సాహిత్యానికి గర్వ కారణమని కళాశ్రీ సాహితీ వేదిక అధినేత గుండేటి రాజు శనివారం ఒక ప్రకటనలో అన్నారు. ఈ అవార్డు పట్ల జగిత్యాలకు చెందిన ప్రముఖ కవయిత్రిలు మద్దెల సరోజన, అయిత అనిత, కటుకం కవిత, ఉజగిరి జమున, కల్లపెల్లి సరళ, లక్కారాజు శ్రీలక్ష్మి, ములస్థం లావణ్య, ఓదెల గంగాధర్, మాడిశెట్టి శ్రీనివాస్, డాక్టర్ శ్యామ్ సుందర్, మల్లారపు రాజు తదితరులు హర్షం వెలిబుచ్చారని ఆయన వివరించారు.



# సూర్య పెద్దపల్లి

# గుజ్జుల రాజిరెడ్డి పైన ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్‌కు ఫిర్యాదు

## - మద్దెల రాజయ్య కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు

**సూర్య ముత్తారం**

ముత్తారం మండల కేంద్రంలోని సింగల్ విండో కార్యాలయంలో ఎన్నో అక్రమాలు జరిగాయని ఆ సంస్థ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి పైన ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ రాజీవ్ రతన్ కు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య ఫిర్యాదు చేశారు. పెద్దపల్లి జిల్లాలోని ముత్తారం మండల ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గత 5 ఏండ్లుగా జరుగుతున్న సుతిలి కొనుగోలు పేరిట జరిగిన కోట్లాది రూపాయల కుంభకోణంపై, కొనుగోలు కేంద్రాలకు గన్నీ బ్యాగుల తరహాలో సుతిలి పంపిణీ, సహాకారసంఘంలో జరిగిన అవినీతి పై విచారణ జరపాలని ఫిర్యాదు దారు మద్దెల రాజయ్య కోరారు. ముత్తారం మండలంలో సివిల్ సప్లై, సహకార శాఖ, మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ప్రతి సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి దాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. దాన్యం కొనుగోలు కేంద్రాలకు అవసరమైన గన్నీ సంచులను ప్రభుత్వం ఆధ్వర్యంలోని సివిల్ సప్లై శాఖ సరఫరా చేస్తుండగా వాటిని కుట్టడానికి అవసరమైన సుతిలి దారాలు మాత్రం ఆయా కేంద్రాల వారే కొనుగోలు చేస్తున్నారు. ప్రతి ఖరీఫ్, రబీ సీజన్లో సహకార శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న సింగిల్ విండో సొసైటీల్లో గత కొన్ని సంవత్సరాలుగా కేవలం సుతిలి దారాల ఖర్చు లక్షల్లో రాస్తూ ప్రభుత్వ సొమ్మును పక్కదారి పట్టిస్తున్నారు. ముత్తారం సింగిల్ విండో సొసైటీలో ఏకంగా ప్రతి సీజన్లో లక్షల్లో కేవలం సుతిలి దారాల, వాటర్ బిల్లు, ల్యాండ్ రెంట్ పేరిట, ఆఫీస్ మెయింటినెన్స్ ఖర్చుల కింద రాస్తున్నారంటే సంస్థ నిధులు ఏవిధంగా పక్కదారి పడుతున్నాయో అర్థమవుతుంది. గత మూడు ఏండ్లుగా సుతిలి కొనుగోలు పేరిట కోట్లాది రూపాయల కుంభకోణం జరిగినట్టుగా పెద్దఎత్తున ఆరోపణలు వస్తున్నాయి. ముత్తారం సహకార సంఘం నుండి



సరఫరా ఐన ఎరువులను, పురుగుల మందులను ప్రయివేట్ వ్యాపారులకు అక్రమంగా అమ్ముకొని రైతుల పేరిట తప్పుడు బిల్లులు సృష్టించారు. అదే విదంగా సహకార సంఘం నుండి లోను తీసుకుంటే ప్రతి ఒక్క సభ్యుని చేత శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ తప్పనిసరిగా చేయాలనీ బలవంతం చేసి 20 వేల నుండి 50 వేల వరకు ఇన్సూరెన్స్ వాసులు చేశారు. శ్రీరామ్ ఇన్సూరెన్స్ కంపెనీలో గుజ్జుల రాజిరెడ్డి భార్య, కొడుకు ఏజెంట్ గా పని చేస్తున్నారు. తన పదవిని అడ్డుపెట్టుకొని అక్రమంగా సంపాదన చేసిన గుజ్జుల రాజిరెడ్డి పై విచారణ జరిపించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సీజన్లో గన్నీ సంచుల తరహాలోనే సుతిలి కూడా సివిల్ సప్లై శాఖ ఆధ్వర్యంలో సరఫరా జరిగేట్టు చర్యలు తీసుకోవాలని, ఎవరూ కూడా బయట మార్కెట్లో సుతిలి కొనుగోలు చేయకుండా తగు ఆదేశాలు జారీ చేయాలని ఫిర్యాదులో కోరారు.

## ఇసుక లారీలతో ఇబ్బందులు పడుతున్నాం

### - లారీలను అడ్డుకున్న కాల్వ శ్రీరాంపూర్ గ్రామస్తులు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



ఇసుక,దుబ్బ లారీలతో తమ రోడ్లు గుంతలు పడి చెడిపోతున్నాయని, దుమ్ము, ధూళితో ఇబ్బందులు పడుతున్నామని శనివారం కాల్వ శ్రీరాంపూర్ గ్రామస్తులు ఇసుక, దుబ్బ మట్టి లారీలను అడ్డుకున్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రం నుంచి నిత్యం పదుల సంఖ్యలో ఇసుక, దుబ్బ లారీలు వెళ్లడంతో రోడ్లు ధ్వంసం అవుతున్నాయని దుబ్బ లారీలను గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రతిరోజు కాల్వ శ్రీరాంపూర్ గ్రామం మీదుగా పదుల సంఖ్యలో ఇసుక లారీలు, దుబ్బ లారీలు వెళ్తుండడంతో రహదారులు మొత్తం పూర్తిగా ధ్వంసం అవుతున్నాయని, వాహనాల దాటికి దుమ్ముతో రహదారి పరిసర ప్రాంత వాణిజ్య వ్యాపార సంస్థలతో పాటు గ్రామస్తులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.కరీంనగర్, భూపాలపల్లి జిల్లాల నుంచి లారీలు కాల్వ శ్రీరాంపూర్ గ్రామం మీదుగా వెళుండడంతో ఇబ్బందులకు గురవుతున్నామని అధికారులు వెంటనే స్పందించి ఇసుక, దుబ్బ మట్టి లారీలు రాకుండా చూడాలని వారు కోరుతున్నారు.

## సింగరేణి పి.ఆర్.ఓ కు జర్నలిజంలో డాక్టరేట్ పట్టా

### -అభినందనలు తెలిపిన సీపీఆర్వో ఎం.సురేష్

**సూర్య సెంటినరీ కాలనీ**



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ప్రజా సంబంధాల అధికారి శ్రీరాముల శ్రీకాంత్ కు నిజామాబాద్ లోని తెలంగాణ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ను ప్రకటిం చింది. రోల్ ఆఫ్ సోషల్ మీడియా ఇన్ సోషల్ అండ్ పొలిటికల్ మూమెంట్స్- ఏ కేసు స్టడీ ఆఫ్ తెలంగాణ మూమెంట్ అన్న అంశంపై ఇఫ్లూ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రాజారాం పర్యవేక్షణలో శ్రీకాంత్ పరిశోధన చేశారు. సామాజిక, రాజకీయ ఉద్యమాల్లో సోషల్ మీడియా బలమైన పాత్ర పోషిస్తోందని.. ముఖ్యంగా తెలంగాణ ఉద్యమంలోనూ సోషల్ మీడియా పాత్ర ఎక్కువగా ఉందన్న విషయాన్ని తన పరిశోధన పత్రంలో సమర్పిం చారు. ఎక్స్టర్నల్ ఎగ్జామినర్ గా ఉస్మానియాకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.సతీష్ వైవా వాయిస్ ని నిర్వహించి డాక్టరేట్ ప్రదానం చేశారు. కరీంనగర్ జిల్లా కాపువాడకు చెందిన రిటైర్డు బీఎస్ఎన్ఎల్ అధికారి శ్రీరాముల మల్లేషం- దేవికల కుమారుడైన శ్రీకాంత్ ఉన్నత చదువులు చదివారు. ఎమ్మెస్సీ(ఎలక్ట్రానిక్స్), ఎంబీఏ, ఎంసీజే, ఎంఎస్ డబ్ల్యు పూర్తి చేశారు. యూజీసీ నెట్ లెక్చర్షిప్ నకు క్వాలిఫై అయ్యారు. ఆయన సబ్ ఎడిటర్ గా ప్రముఖ పత్రికలో ఏడేళ్ల పాటు, అలాగే కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో హైదరాబాద్ లో జూనియర్ గ్రేడ్ ఐఐఎస్ అధికారిగా మూడేళ్ల పాటు సేవలందించారు. గత ఎనిమిదేళ్లుగా సింగరేణి కాలరీస్ లో వెల్ఫేర్ ఆఫీసర్ గా , పర్సనల్ అధికారిగా, ప్రస్తుతం హైదరాబాద్ లో కంపెనీ ప్రజా సంబంధాల అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. శ్రీకాంత్ కు జర్నలిజంలో డాక్టరేట్ ప్రకటించడంపై జీఎం(కో ఆర్డినేషన్) మరియు చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ అధికారి ఎం.సురేష్ అభినందనలు తెలిపారు. సింగరేణిలో ప్రజా సంబంధాలను మరింత మెరుగుపరిచేందుకు తన పరిశోధన అనుభవాన్ని ఉపయోగించాలన్నారు.

## పంచాయితీ నిధుల వివరాలు ఇవ్వాలని వినతి

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం పందిళ్ళ గ్రామ పంచాయతీకి 2019 నుండి ఐదేళ్ల కాలంలో వచ్చిన నిధులు, ఖర్చుల వివరాలు ఇవ్వాలని అదే గ్రామానికి చెందిన కౌంజు కుమార స్వామి మండల పంచాయితీ అధికారి సుదాటి గోవర్ధన్ ను కోరారు. ఈమేరకు సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు అందించినట్లు కుమార స్వామి తెలిపాడు. వచ్చిన నిధులు, పన్నుల ద్వారా జమ అయిన మొత్తం, ఖర్చు వివరాలతో కూడిన పూర్తి సమాచారం ఇవ్వాలని కోరినట్లు కుమార్ తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని అప్పన్నపేట ప్రాథమిక పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు రకరకాలైన వంటకాలను తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెచ్ఎం పురుషోత్తం మాట్లాడుతూ జంక్ ఫుడ్ వద్దు ఇంటి వంట ముద్దు అని పాఠశాలలోని విద్యార్థులకు ఇంట్లో చేసిన వంటకాలు మాత్రమే తినాలని బయట ఉన్న జంక్ ఫుడ్ తినడం వలన కలిగే నష్టాలను పిల్లలకు తెలియజేశారు. పిల్లలు చాలా రకాలైన వంటకాలను ఫుడ్ ఫెస్టివల్ సందర్భంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం అరుణ ప్రధానోపాధ్యాయులు జితేందర్ హుస్సేన్ , రామచంద్రారెడ్డి, హై స్కూల్ పి ఈ టి శ్రీధర్ , సి అర్ పి తిరుపతి మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పెన్నులు అందజేత

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలంలోని దర్యాపూర్ లో గల మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు అందజేశారు. మంథని మండలం ఎక్లాస్పూర్ గ్రామానికి చెందిన బొడ్డు నితిన్ ఏఆర్ కానిస్టేబుల్ గా ఉద్యోగం పొందిన సందర్భంగా దర్యాపూర్ మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు అందజేశాడు. తాను ఎలా కష్టపడి చదివానో విద్యార్థులకు వివరిస్తూ, విద్యార్థులందరూ కష్టపడి చదివి భవిష్యత్తులో గొప్ప స్థాయికి వెళ్లాలని కోరాడు. బొడ్డు నితిన్ ఏఆర్ కానిస్టేబుల్ గా ఉద్యోగం పొంది విద్యార్థులకు సేవా దృక్పథంతో ప్యాడ్లు పెన్నులు ఇస్తున్నందుకు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి ఎస్ వి రాజ్యలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## యూపిఎఫ్ మహాధర్నా వాయిదా

**సూర్య-పెద్దపల్లి రూరల్**



బీసీ హక్కుల సాధన తో పాటు అసెంబ్లీ ఆవరణలో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ప్రతిష్ఠింపజేయాలన్న డిమాండ్ తో భారత జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంయుక్తంగా ఈనెల 12వ తేదీన తలపెట్టిన మహా ధర్నా వాయిదా వేసినట్లు యుపిఎఫ్ జిల్లా కన్వనర్ బండారి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. అసెంబ్లీ సమావేశాలు జరుగు తున్న నేపథ్యంలో మహాధర్నాను వాయిదా వేయాలని యునైటెడ్ పూలే ఫ్రంట్ నిర్ణయం తీసుకుందని, త్వరలో మరో తేదీ ప్రకటిస్తామనీ, భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు.

## నిరుపేదలకు తాజా మాజీ సర్పంచ్ బియ్యం పంపిణీ

### - ఘనంగా వివాహ దినోత్సవ వేడుకలు

**సూర్య సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు వివాహ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని 15 మంది నిరుపేద కుటుంబాలకు నెలకు సరిపడే బియ్యం, నిత్యవసర సామాగ్రిని అందించారు. ప్రభుత్వ, అంగన్వాడి పాఠశాలలో విద్యార్థులకు అరటి పండ్లు అందించారు. సెంటినరీ కాలనీ స్టేడియంలో వాలీబాల్ క్రీడాకారులు సీనియర్ పాత్రికేయుడు పీవీరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పలువురు కేకులు కట్ చేసి శాలువాలతో సత్కరించారు. రామగిరి పాత్రికేయులు కేకు కట్ చేసి సన్మానించారు.

## జాతీయ రహదారికి భూ సేకరణ పై సమావేశం

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలంలోని లక్కారం గ్రామ పంచాయతీలో జాతీయ రహదారికి భూ సేకరణ పై మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి హనుమ నాయక్ సమావేశం నిర్వహించారు. జాతీయ రహదారి నెం.163జీ నిర్మాణము కొరకు చేయు భూ సేకరణలో భాగంగా లక్కారం గ్రామ పంచాయతి కార్యాలయంలో విచారణ నిర్వహించారు. ఈ సమావేశంలో భూమికి నష్టపరిహారం ఆర్ఎఫ్సిటి ఎల్ఏ ఆర్ఆర్ 2013 చట్ట ప్రకారం చెల్లించడం జరుగుతుందని ఆర్డిఓ తెలిపారు. సమావేశంలో రైతులు అడిగిన ప్రశ్నలకు ఆర్డిఓ సమాధానం చెప్పారు. ఈ కార్యక్రమ ములో స్పెషల్ ఆఫీసర్ వరలక్ష్మి , తహశీల్దార్ బి రాజేశ్వరి, మాజీ సర్పంచ్ లలిత చంద్రమౌళి, ఎంపీటీసీ తిరుమల-తిరుపతి, ఆర్ఐ శ్రీధర్, భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

## తెలుగు నేల పుత్రుడు పీవీకి భారతరత్న పురస్కారంపై హర్షం

**సూర్య జూలపల్లి**



తెలుగు నేల పుత్రుడు పీవీ నరసింహారా వుకు దేశ అత్యున్నతన పురస్కారం భారతరత్న ప్రకటించడం పట్ల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సిరికొండ కొమురయ్య హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో శనివారం పత్రికా సమావేశంలో మాట్లాడుతూ భారత ఆర్థిక సంస్కరణలకు ఆధ్యుడు, ప్రధానిగా సేవలంది ంచిన ఏకైక తెలుగు జాతి గర్వించదగ్గ నేత పీవీకి భారత రత్న ప్రకటించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆయన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం తగిన గుర్తింపు ఇచ్చిందన్నారు. ఎన్నో ఏళ్లుగా మాతృభూమికి వివిధ రూపాల్లో సేవలందిం చిన దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహా రావును భారతరత్నతో సత్కరించడం సతోషకరమైన విషయమ న్నారు. పీవీ దూరదృష్టితో దేశ ఆర్థిక సంస్కరణలు, నిర్మాణానికి విశేషమైన కృషి చేశారని కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు గౌస్ పాషా,కొమ్మ పోచాలు,పొట్టాల బీరయ్య,చీదురు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పివికి భారతరత్న అవార్డుతో అరుదైన గౌరవం

**- కరీంనగర్ జిల్లా ప్రజలకు గర్వకారణం - 42వ డివిజన్ కార్పొరేటర్ మేచినేని వనజ అశోక్ రావు**

సూర్య కరీంనగర్ ప్రతినిధి

బహుభాష కోవిదుడు, భారత మాజీ ప్రధానికి భారతరత్న అవార్డుతో అరుదైన గౌరవం దక్కడం కరీంనగర్ జిల్లా ప్రజలకు గర్వకారణం అని నగర మున్సిపల్ కార్పొరేటర్ 42వ డివిజన్ కార్పొరేటర్ మేచినేని వనజ అశోక్ రావు అన్నారు.కరీంనగర్ లొ ఓ పత్రిక ప్రకటనలో మా ట్లాడుతూ కరీంనగర్ జిల్లాకు చెందిన పి. వి నరసింహారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు ముఖ్యమంత్రి, మంత్రిగా భారత దే శాని ప్రధాన మంత్రి గా ఎన్నో సేవలు అందించారని గుర్తు చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి... ఎన్నో సంస్కరణ ల ద్వారా దేశానికి పరిపుష్టిని సాధించిన మహనీయులన్నారు. ఆనాడు పీవి చేసిన సంస్కరణ తోనే నేడు దేశం ఆర్థికంగా ఎదుగుదల సాధించిం దని అన్నారు. నాడు కరీంనగర్ జిల్లా ఖ్యాతిని దేశానికి చాటి చెప్పిన పీవి నరసింహా రావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వడం చా లా ఆనందదాయకం అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన గత పది సంవత్సరాల నుండి బీఆర్ఎస్ ప్రభుత్వం మా అధినేత కేసీఆర్ భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేస్తూ... వచ్చిందని తెలి పారు. గతంలోనే పివీకి భారతరత్న కేటాయి ంచాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అసెంబ్లీలో తీర్మాణం కూడ చేశారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పి.వి నరసింహారావు దేశానికి చేసిన సేవలను గుర్తించి భారతరత్న ఇవ్వడం పట్ల కరీంనగర్ జిల్లా, నగరపాలక సంస్థ పాలకవర్గం, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పివి నరసింహారావు చేసిన త్యాగం, కృషి వల్లే భారత దేశం ఈ రోజు



పటిష్టమైన ఆర్థిక స్థితి గా వృరోగవించడానికి అడుగులు వేసిం దని తెలిపారు. పి.వీ నరసింహారావు చేసిన సేవలు తెచ్చిన సంస్కరణ ద్వారానే భారతదేశం ఇంత గొప్ప విజయాన్ని అందుకుంటుం దని తెలిపారు. కరీంనగర్ లో పి. వీ నరసింహారావును గొప్పగా గౌరవించు కునేందుకు నగరం నడిబొడ్డున భారీ విగ్రహా ఏర్పాటుకు గతంలోనే నగరపాలక సంస్థ పనులు ప్రారంభం చేసిందన్నారు. తెలంగాణ చౌక్ లో గల మల్టీపర్పస్ పార్క్ ఆరట్స్ కళాశాల గ్రౌండ్ లో భారీ విగ్రహం ఏర్పాటు కోసం హైలాండ్ పనులు కూడా ప్రారంభం చేశామని తెలిపారు.

## చిన్నారి గుండె చికిత్స కోసం ఆర్థిక సహాయం చేసిన మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

సూర్య కొడిమ్యాల



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రము లోని చిలివేరి నరేష్ శరణ్య దంపతుల కూతురు ధన్విక నాలుగు నెలల పాప కు గుండెకు రంధ్రం ఉందని వైద్యులు తెలపగా చికిత్స కోసం హైదరాబాద్ కు తరలించగా దాదాపు పది లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడం తో వారి ది పేద కుటుంబం కావడం తో దాతలు ఎవరైనా ఆదుకోవాలని పాప తల్లిదండ్రులు వేడుకుంటున్న సమచారం ను తెలుసుకొని చలించిపోయిన చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ శనివారం రోజున కొడిమ్యాల లోని చిలివేరి నరేష్ ఇంటికి వచ్చి పాప ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని నలబై వేల రూపాయలు వైద్య ఖర్చుల కోసం అందజేశారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ చిన్నారి గుండె వైద్య ఖర్చుల కొరకు దాతలు ఆదుకొని తోచిన సహాయం చేసి ఆదుకోవాలని పిలుపిచ్చారు.వారి వెంట సింగిల్ విండో చైర్మన్ మేన్నేని రాజనర్సింగారావు,వైస్ ఎంపిపి పర్లపల్లి ప్రసాద్,భారాస మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్,పట్టణ అధ్యక్షులు కొత్తూరి స్వామి, యూత్ అధ్యక్షులు గడ్డం లక్ష్మారెడ్డి,%బాజ% సెల్ మండల అధ్యక్షులు నేరెల్ల మహేష్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు శుఖూర్,విధ్యార్థి విభాగం అధ్యక్షులు అక్బర్, నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు, బడ్జెట్ కేటాయింపులకు పొంతనలేదు

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులకు, ఆ పార్టీ ఎన్నికల కోసం చేసిన వాగ్దానాల హామీల అమలుకు అయ్యే ఖర్చులకు పొంతనలేదని , బడ్జెట్ సాక్షిగా హామీల అమలుపై కాంగ్రెస్ చేతులెత్తేసినట్టు స్పష్టంగా అర్థమవుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడికృష్ణారెడ్డి అన్నారు. శనివారం రోజున కాంగ్రెస్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలు కోసం లక్షల కోట్లు ఖర్చు అవుతుందని అలాంటప్పుడు నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్ కేటాయింపులు ఏ మూలకు సరిపోతాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసంచేసిందనన్నారు. బడ్జెట్ లో హామీల అమలు కోసం కేటాయించిన నిధులు రూ.53 వేల కోట్లు మాత్రమే కేటాయించడం దారుణం అన్నారు .బడ్జెట్ సాక్షి గ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా వంచించిందన్నారు నిధుల కేటాయింపులలో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టుకనబడుతుందన్నారు., కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు, బడ్జెట్ కేటాయింపులకు పొంతనేలేదని ఆయన ఘాటుగా విమర్శించారు.

## బస్సులు వేయాలని డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేత

సూర్య గన్నేరువరం



కరీంనగర్ నుండి గుండ్లపల్లి , జంగపల్లి ,మాదాపూర్, మండల కేంద్రము గన్నేరువరం మీదుగా జవారుపేట, గాలిపెల్లి ఇల్లంతకుంట మండల కేంద్రము కు ప్రజల సౌకర్యం కొరకు రెండు బస్సులు వేయాలని కరీంనగర్ ఒకటవ డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేసినట్లు నాయకులు సంపత్ ఉదయ్ కుమార్, పుల్లెల రాము తెలిపారు. ఈసందర్భంగా బస్సులు లేకపోవడంతో ప్రజలకు, విద్యార్థులకు ఇబ్బంది కలుగుతుందని ,కాబట్టి ఈ రూట్లో బస్సులు వేయాలని వినతి పత్రం లో పేర్కొన్నట్లు తెలిపారు. డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించారని మేడారం జాతర అయిపోయినంక వేస్తామని చెప్పడం జరిగిందని తెలిపారు.

## నూతన సీఐకి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

సూర్య చొప్పదండి



చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రకాష్ గౌడ్ ను కాంగ్రెస్ నేతలు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కలసి వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, మాజీ సర్పంచ్ సుధాకర్ గౌడ్, నాయకులు మావురం రాములు, నిజానపురం చందు, కొత్తూరు మహేష్, పెద్ది రాజేందర్, మునిగాల రాజేందర్, చుప్ప శ్రీనివాస్, సత్తు శ్రీనివాస్, ఆకుల సురేష్, భక్తు కుమార్, కళ్యాణపు శ్రీనివాస్, వలీఖాన్, జహంగీర్, నూనె శేఖర్, వద్లూరి శ్యామ్, గుండేటి విజయ్, భక్తు మల్లయ్య పాల్గొన్నారు.

## విద్యకు పెద్ద పీట వేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం

**-జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్**

సూర్య కరీంనగర్ ప్రతినిధి



బీఆరెస్ పాలనలో విద్య వ్యవస్థ కుంటుపడిందని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన యువ వికాసం గ్యారంటీ కి బీజాలు వేసేలా విద్య శాఖకి 21,389 కోట్ల నిధులు కేటాయిస్తూ ప్రభుత్వ విద్యని మెరుగు పరిచేలా పేద విద్యార్థులు హర్షించే విధంగా బడ్జెట్ ఉందని కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల్యాల సుజిత్ కుమార్ కితాబు ఇచ్చారు.గతంలో కెసిఆర్ ప్రభుత్వం కేవలం 11,000 కోట్ల రూపాయలే కేటాయించి పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన చేయకుండా కనీసం స్కావెంజర్స్ ని కూడా నియమించకుండా పాఠశాలల్ని దీనావస్థలోకి నెట్టి వేశారని అన్నారు. తొందరలోనే ప్రభుత్వ విద్య ఇంటర్ నేషనల్ స్థాయికి వెళ్తుందని అలాగే గతంలో కాంగ్రెస్ హయాంలోనే ఇంగ్లీష్ మీడియం మాడల్ స్కూల్స్ ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు.

## రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కు ఎంపికైన కేజీబీవీ ప్రాజెక్ట్

సూర్య చొప్పదండి



రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కు చొప్పదండి మండలంలోని కేజీబీవీ పాఠశాల విద్యార్థి రూపొందించిన ప్రొటెక్షన్ ఫ్రమ్ మాన్ హెూల్స్ ప్రాజెక్టు ఎంపికైంది. కేజీబీవీ విద్యార్థి పి. అమూల్య ఈ ప్రాజెక్టును రూపొందించింది.పెద్ద పెద్ద పట్టణాలలో భారీగా వర్షం పడినప్పుడు వాటర్ పోవడానికి మాన్ హెూల్స్ ఏర్పాటు చేస్తారు.అయితే వాటర్ పోవడం కోసం మాన్ హెూల్స్ తెరవడం వల్ల వాటర్ రోడ్లు పైన క్లియర్ అవుతున్నాయి కానీ చాలా మంది అందులో పడి ప్రాణాలు కోల్పోతున్నారు.ఈ నేపథ్యంలో మాన్ హెూల్స్ లో పడిపోకుండా ఉండేందుకు సొల్యూషన్ ఇవ్వడమే ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉదేశ్యం అని అమూల్య తెలిపింది.దీనికి ఉన్న సైటిఫిక్ ప్రిన్సిపుల్ వివరించింది. మాన్ హెూల్ కింద ఉన్న డైనమో మాన్ హెూల్ నుండి వాటర్ లోపలకి వెళ్ళగానే ఆ ప్రెషర్ వల్ల మెకానికల్ ఎనర్జీని ఎలక్ట్రికల్ ఎనర్జీ గా మార్చుతుంది. దీనితో రోడ్డు పై ఉన్న ఎల్ఈడి లాంప్స్ వెలిగేలా చేస్తుంది. దీని వల్ల మాన్ హెూల్ ఓపెన్ కావడంతోనే రోడ్డు పై నడిచే వారికీ ఇది ఒక సిగ్నల్ గా లైట్ రిఫ్లెక్షన్ కనిపించడం వల్ల జాగ్రత్త తీసుకోని అటు వైపు వెళ్లకుండా అప్రమత్తం అవుతారు.ఇది మాన్ హెూల్ ప్రమాదాల నుండి ఎంతగానో రక్షిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు ఉపాధ్యాయురాలు వై. భార్గవి, గైడ్ టీచర్ టీ. స్వప్న,ఫిజికల్ సైన్స్ సి ఆర్ టీ సహకారం తో రాష్ట్ర స్థాయికి ఎంపికైందని, ఇదే ఇన్స్పిరేషన్ తో భవిష్యత్లో మరిన్ని ప్రాజెక్టులు చేస్తామని అమూల్య ఆనందం వ్యక్తం చేసింది.

## వీధి దీపాలు వెలగడం లేదు

**- పట్టించుకోని అధికారులు**

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కొత్తపల్లి మండలంలోని చింతకుంట గ్రామంలో సైట్ 2 లోని రాజీవ్ గృహకల్ప అపార్టుమెంట్లో విధి విద్యుత్ లైట్స్ వెలుగటం లేవు. ఇదే విషయమై స్థానికులు పంచాయతీ సెక్రెటరీకి పిర్యాదు చేసిన స్పందన లేదని కాలనీ వాసులు వాపోతున్నారు.

## మానవ హక్కుల పరిరక్షణ కమిటీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా అండెం ప్రభాకర్ రెడ్డి

సూర్య కరీంనగర్ ప్రతినిధి



కరీంనగర్ పట్టణంలోని ఆర్టీసీ వర్క్ షాప్ ఎదురుగా ఉన్న జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది.రాష్ట్ర అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ సూచన మేరకు, నార్త్ జోన్ అధ్యక్షులు ఆకుల చందు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులుగా అండెం ప్రభాకర్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మొగిలి సతీష్ ,జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ ఏగ్గడి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు మన్నే శ్యామ్ కుమార్ కార్యవర్గ సభ్యులు భారీ జితేందర్ మిల్కురి తిరుపతిరెడ్డి ,రాజశేఖర్ రెడ్డి ,మహిళా సభ్యులు పులుగు లతా రెడ్డి, పాల్గొన్నారు.

## మామిడాల పల్లిలో వైభవంగా పవిత్రోత్సవాలు

సూర్య వీణవంక



వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలోని భూనీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అత్యంత వైభవంగా పవిత్రోత్సవాలు జరిగాయి. పవిత్రోత్సవ సహిత పుష్కర బ్రహ్మోత్సవంలో శ్రీరంగం నుండి తెచ్చిన దివ్య పవిత్రమాలను వెంకటేశ్వర స్వామికి సమర్పించి పవిత్రోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మయూరగిరి పీఠాధిపతులు, శతాధిక ప్రతిష్టాపనాచార్యులు శ్రీమాన్ శ్రీ నమిలకొండ రమణాచార్యులు, ఆలయ అర్చకులు సంతోష్ కుమార్, అధ్యక్షులు దాచేపల్లి సత్యనారాయణ, గ్రామస్తులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు. నేడు అంగరంగ వైభవంగా అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుని కళ్యాణం జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## కొత్తపల్లి ఎస్ఐగా సాంబమూర్తి బాధ్యతల స్వీకరణ,

సూర్యకరీంనగర్ రూరల్



కొత్తపల్లి పోలీసుస్టేషన సబ్ఇన్సపెక్టర్గా ఎస్.సాంబమూర్తి శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు,జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.పోలీసు సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.టాస్క్ ఫోర్స్ లో పని చేస్తున్న సాంబమూర్తి కొత్తపల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీ పై వచ్చారు, ఇక్కడ పని చేస్తున్న డి.చంద్రశేఖర్ వీఆర్ కరీంనగర్ కు బదిలీ పై వెళ్లారు.

# అంతర్జాతీయ హానరరీ మాస్టర్ అవార్డు పొందిన ఛాయా చిత్రకారుడు ఎం.సి.శేఖర్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

టర్కీ దేశానికి చెందిన ఫోటోగ్రఫీ క్లబ్ ఎఫ్ పి సి సంస్థ 2024 సంవత్సరానికి గాను సిరిసిల్ల పట్టణానికి చెందిన సిగ్మా అకాడమి అఫ్ ఫోటోగ్రఫీ చైర్మన్ ఎం.సి .శేఖర్‌కు ప్రతిష్టాత్మక మైన హానరరీ మాస్టర్ అవార్డు ను ప్రకటించింది . భారతదేశముతో పాటు ,ప్రపంచములోని వివిధ ఫోటోగ్రఫీ సంస్థలతో కలిపి ఆర్ట్ ఫోటోగ్రఫీ రంగములో విశిష్ట సేవలు అందిస్తున్నందుకు గాను ఈ అవార్డును ప్రకటించారు. సిరిసిల్లలో పుట్టి పెరిగిన ఎం .సి. శేఖర్ హైదరాబాదులోని సాలార్ జంగ్ మ్యూజి యం, భారత ప్రభుత్వ ము, భాష సాంస్కృతిక శాఖ- తెలంగాణ ప్రభు త్వం సిగ్మా అకాడమీ అఫ్ ఫోటోగ్రఫీల సంయుక్త ఆధ్వర్యములో రెండు వందల యాభై కి పైగా రాష్ట్ర, జాతీయ , అంతర్జాతీయ స్థాయి ఫోటోగ్రఫీ వర్కుషాప్ లను నిర్వహించాడు. వందకు పైగా రాష్ట్ర,జాతీయ ,అంతర్జాతీయ ఫోటోగ్రఫీ పోటీలను నిర్వహించి నందుకు ఈ ప్రతిష్టాత్మ కమైన మాస్టర్ అవార్డు వరించింది . తెలంగా ణలోని 31 జిల్లాలలో భాష సాంస్కృతిక శాఖ , సాలార్ జంగ్ మ్యూజియం సంయుక్త ఆధ్వర్య ములో తెలంగాణ గ్రామీణ ప్రాంతానికి చేందిన వెడ్డింగ్ ఫోటోగ్రాఫర్లకు సిగ్మా అకాడమీ ద్వారా ఉచిత




శిక్షణా తరగతు లను ఆయా జిల్లాలలో సిగ్మా అకాడమీ అఫ్ ఫోటోగ్రఫీ ద్వారా నిర్వహి స్తున్నారు. ఇప్పటివరకు ఎం.సి.శేఖర్ ఫోటోగ్రఫీ రంగంలో వందకు పైగా జాతీయ, అంతర్జాతీయ ఫోటోగ్రఫీ హనర్లను సొంతం



చేసుకున్నారు. సుమారు 113కి పైగా దేశాలలో అవార్డులు, హానర్స్ పొందిన భారతదేశంలోని ఏకైక పిక్టోరియల్ ఫోటోగ్రాఫర్ గా ఎంసీ శేఖర్ ఖ్యాతి గడించారు.ప్రపంచవ్యాప్తంగా ఫోటోగ్రఫీ రంగం లో నూతన ఆవిష్కరణ, పరిశోధన, ప్రచురణలు మరియు శాస్త్రీయ లేదా సాంకేతిక అభివృద్ధిలో ముఖ్యమైన పురోగతికి కృషి చేస్తున్న టర్కీ దేశపు ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ ఇంటర్నేషనల్ సంస్థ భారతదేశంతో పాటు ప్రపంచంలోని వివిధ ఫోటోగ్రఫీ సంస్థలతో కలసి ఆర్ట్ ఫోటోగ్రఫీ రంగం లో విశిష్ట సేవలు అందిస్తున్నందుకు గుర్తించి సిరిసిల్ల కు చెందిన అంతర్జాతీయ ఫోటోగ్రాఫర్ ఎం.సి.శేఖర్ ను తమ గౌరవ మాస్టర్ పురస్కారానికి ఎంపిక చేసింది. కాగా ఎం సి శేఖర్ కు అంతర్జాతీయ పురస్కారం రావడం పట్ల సిరిసిల్ల పట్టణంలోని పలువురు ఫోటోగ్రాఫర్ హర్షం వ్యక్తం చేశారు.

# ఇదే స్ఫూర్తితో మెరుగైన సేవలు అందించాలి

**- వైద్య బృందానికి జిల్లా కలెక్టర్ అభినందన**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరా వుపేట మండలం లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్క్వాస్) సర్టిఫికెట్ పొందగా, ఇదే స్ఫూర్తితో రోగులకు మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్ అనురాగ్ జయంతి పిలుపునిచ్చారు. రోగులకు అత్యుత్తమ, మెరుగైన వైద్యం అందించడం, ఆరోగ్య కేంద్రంలోని విభాగాల మెరుగైన నిర్వహణకు గానూ గంభీరావుపేట మండలం లింగన్నపేట పీ హెచ్ సీ కేంద్ర ప్రభుత్వం నుంచి ఎన్క్వాస్ సర్టిఫికెట్ పొందగా, శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో వైద్యులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైద్య బృందానికి కలెక్టర్ అభినందనలు తెలిపారు. లింగన్నపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది ఆసుపత్రికి వచ్చే రోగులకు నాణ్యమైన, అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గౌతమి, ఇంఛార్జి జిల్లా వైద్యాధికారి డా.రజిత, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.శ్రీరాములు, ప్రోగ్రామ్ అధికారులు డా.నయీమా, ఉమ, క్వాలిటీ మేనేజర్ సాగర్, లింగన్నపేట మెడికల్ ఆఫీసర్ డా. వేణు గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాల్యదశ నుంచి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

**- రంగినేని మోహన్ రావు ..**

**సూర్య బోయినపల్లి**



జన విజ్ఞాన వేదిక రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ సభ్యులు జనగామ జిల్లాలో జరుగుతున్న "రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాల" కార్యక్రమాన్ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జన వేదిక వేదిక తెలంగాణ జిల్లా గౌరవ అధ్యక్షులు రంగినేని సుజాత మోహన్ రావు ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మోహన్ రావు మాట్లాడుతూ... మన నిత్య జీవితం సైన్స్ తోనే ముడిపడి ఉన్నది. ప్రతి ఒక్కరు బాల్య దశ నుంచి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి. తద్వారా మూఢనమ్మకాలు నిర్మూలించవచ్చు. పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది దేశాభివృద్ధిలో భాగస్వాములు కావడానికి ఉపాధ్యాయులు మూలం కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థి దశ నుంచి వైజ్ఞానిక అభిరుచిని పెంపొందించడానికి రాష్ట్రవ్యాప్తంగా చెకుముకి సైన్స్ సంబరాలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన ముస్తాబాద్ మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ బంధన కల్ పాఠశాల మరియు ఎల్లారెడ్డిపేట మండలంలోని విజ్ఞాన్ ఉన్నత పాఠశాల విద్యార్థులను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నుంచీ జన విజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు సి.రామరాజు గారు, జిల్లా అధ్యక్షులు గుర్రం అంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి సంపతి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు ప్యారం లక్ష్మీనారాయణ,జిల్లా కమిటీ సభ్యులు తౌతు మధు, జే.వి.వే రాష్ట్ర కమిటీ బాధ్యులు, ప్రొఫెసర్లు, సైంటిస్టులు మరియు వివిధ జిల్లాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీ భక్త మార్కండేయ జయంతి మహోత్సవ కరపత్రాల ఆవిష్కరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పద్మశాలి సంఘం కార్యాలయంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు గోలి వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి జయంతి వేడుకలు,శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి శోభాయాత్ర ఆహ్వాన కరపత్రాల ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి, మాజీ టెక్స్టైల్ కార్పొరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 12న సోమవారం రోజున సిరిసిల్ల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మార్కండేయ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు.పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబోయే శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి జయంతి ఉత్సవంలో భాగంగా దేవాలయంలో ఉదయం నిర్వహించే హోమ పూజా కార్యక్రమాల నుండి సాయంత్రం వరకు సిరిసిల్ల పట్టణంలో నిర్వహించే శ్రీ శివ భక్త మార్కండేయ శోభాయాత్రలో పద్మశాలి కుల బాంధవులు,ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మార్కండేయ స్వామి కృపకు పాత్రులు కాగలరని అన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గాజుల బాలయ్య,పాలిస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు మండలి సత్యం,పద్మ శాలి సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు కామిని వనిత,బోల్లి రామ్మోహన్, యేల్ల లక్ష్మీనారా యణ,గుజ్జే తార,మోర రవి తదితరులు పాల్గొన్నా రు.

# రహదారి నిర్మాణం కోసం దత్తాత్రేయ స్వామి గుట్ట పరిసరాలను పరిశీలించిన అధికారులు

**సూర్య బోయినపల్లి**



రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం వరదవెల్లి లో స్వయముగా వెలిసిన దత్తాత్రేయ స్వామి ఆలయానికి వెళ్లేందుకు రోడ్డు నిర్మాణం కోసం ఆలయ పరిసరాలను కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్ తో కలిసి ఇరిగేషన్ డి ఈ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు దత్తాత్రేయ ఆలయ పరిసరాలను రోడ్డు నిర్మాణం కోసం పరిశీలించామని అన్నారు రోడ్డు నిర్మాణం ఎలా చేపట్టాలి ఇరిగేషన్ సి డి సీఈవో వచ్చి పరిశీలిస్తారని ఆ తర్వాత ఎస్టిమేషన్ తో పాటు మ్యాపు రూపొందించి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని అన్నారు వారి వెంట నాయకులు ఆరెపల్లి రాజు ,గోట్ల వెంకటేశం ,ఆడపు రాజు,యటకల్ల శ్రీనివాస్,నాగుల శ్రీనివాస్,పీచర మాధవరావు,వెముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.




# వైద్య ఖర్చులకు నగదు సాయం

**సూర్య వేములవాడ**



వేములవాడ మున్సిపల్ పరిది లోని కొనాయిపల్లికి చెందిన వి. గణేష్ గౌడ్ అనే యువకుడు హై ఫీవర్ తో బాధపడుతూ హైదరాబాద్ లోని ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. నిరుపేద కుటుంబానికి చెందిన గణేష్ వైద్య ఖర్చుల కోసం ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో విషయం తెలుసుకున్న మై వేములవాడ చారిటబుల్ సభ్యులు శనివారం ఆయన కుటుంబ సభ్యులకు రూ 10వేలు ఆర్థిక సహాయం అందించారు. ట్రస్టు సభ్యులు గణేష్ త్వరగా కోలుకుంటారని వారి కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, గొంగళ్ళ రవికుమార్, బెజ్జంకి రవీందర్, తాళ్ళపల్లి ప్రశాంత్, పొలాస రాజేందర్, ప్రతాప నటరాజు, తోట రాజు,గొట్టే మనోహర్, చల్లా సత్తయ్య, ఎరువ భూమరాజు, వీరగొని ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ గోపురాలు శుద్ధి

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో వచ్చే నెల 8న జరుగనున్న మహాశివరాత్రి జాతర సందర్భంగా ఆలయ గోపురాలను శనివారం శు భ్రపరచారు. ఫైర్ ఇంజన్లతో రాజన్న ఆలయ రాజగోపురం తో పాటు, దేవాలయం విమాన గోపురాలను కడిగారు. ఆలయ గోపురాలకు రంగులు వేయడానికి ముందు ప్రతి సంవత్సరం ఫైర్ స్టేషన్ సిబ్బంది రాజగోపురం, విమాన గోపురాలు, కోటిలింగాలతో పాటు ఆలయాన్ని నీటితో శుద్ధి చేయడం ఆవాయితీగా కొనసాగుతుంది.

# సమ్మె నోటీస్ అందజేత

**సూర్య వేములవాడ**



ఈ నెల 16 వ తేదీన నిర్వహి స్తున్న దేశవ్యాప్త సమ్మె గ్రామీణ, పట్టణ బంద్ జయప్రదం చేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు కోరారు. శనివారం ఆలయ కార్యాలయంలో సమ్మె నోటీస్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు కోట్లుగా కుదించి కార్మిక ఒక సంస్థలను పెట్టుబడిదారీ వ్యవస్థకు కట్టుబెడతా ఉన్నారన్నారు. అదేవిధంగా దేవస్థానంలో పనిచేస్తున్న సానిటేషన్ పారిశుద్ధ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎల్ల దేవరాజ్, పండుగ పోచమ్మలు పాల్గొన్నారు.

# వడ్డెర మహాసభను విజయవంతం చేయండి

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో రాజన్న సిరిసిల్ల జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు సూర దేవరాజు ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించే వడ్డెర మహాసభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.వారు మాట్లాడుతూ వడ్డెర మహాసభను వడ్డెరలు అధిక సంఖ్యలో పాల్గొని వడ్డెర మహాసభను విజయవంతం చేయాలని కోరారు.వడ్డెరలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని రానున్న ఎన్నికల్లో తమ సత్తా చాటాలని అన్నారు.వడ్డెరలకు మైనింగ్ లో రిజర్వేషన్లు,కాంట్రాక్ట్ లో రిజర్వేషన్ కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని జిల్లా వడ్డెర సంఘం నుండి విజ్ఞప్తి చేస్తున్నాము.వడ్డెర ఓబన్న జేఏసీ జిల్లా అధ్యక్షులు రమేష్ గోగుల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉన్న వడ్డెర్లకు నామినేటెడ్ పోస్టులో ప్రాధాన్యత కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్మిక ప్రధాన కార్యదర్శి పీట్ల వెంకటేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులు దండగుల తిరుపతి,జిల్లా గౌరవ అధ్యక్షులు కొమ్మురాజుల ఐలయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లంగుల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 30 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

**- ముగ్గురు అరెస్ట్ - హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి**

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో ప్రజలకు ఇవ్వాల్సిన రేషన్ బియ్యాన్ని దళారులకు విక్రయిస్తున్నారన్న సమాచారం మేరకు రేషన్ డీలర్ ను హుజురాబాద్ పోలీసులు పట్టుకున్నారు. కాగా శనివారం రాత్రి హుజురాబాద్ పోలీస్ స్టేషన్ లో హుజురాబాద్ ఏసిపి ఎల్. జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన రేషన్ డీలర్ సహన సుల్తానా ఆమె భర్త రహీం సహకారంతో 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని కామారెడ్డికి చెందిన బియ్యం దళారీ వ్యాపారి కి విక్రయించేందుకు కరీంనగర్ కు చెందిన రేవెల్లి అనిల్ కుమార్ తో ఒప్పందం కుదుర్చుకొని మహేంద్ర ట్రాలీ వాహనం ద్వారా డ్రైవర్ రేవెల్లి జంపయ్యకు అప్పగించగా అప్పటికే మాటు వేసి రాజపల్లి వద్ద ఉన్న ఎస్ఐ సాంబయ్య గౌడ్, ఐడి పార్టీ పోలీసులు అనుమానం వచ్చి వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా దానిలో పైన ఖాళీగా గన్ని సంచులు లోపల రేషన్ బియ్యం సంచులు పెట్టి తరలిస్తున్నట్లుగా గుర్తించారన్నారు. డ్రైవర్ ను, వాహనం వెంట ఉన్న డీలర్ భర్త రహీముద్దీన్ ను అదుపులోకి తీసుకొని విచారించగా కరీంనగర్ కు చెందిన రేషన్ బియ్యం బ్రోకర్ రేవల్లి అనిల్ డీలర్ వద్ద 16 రూపాయలకు కొనుగోలు చేసి వాహనం ద్వారా సిరిసిల్ల మీదుగా కామారెడ్డికి తరలించి కిలో రూ. 21 కి విక్రయిస్తాడని తెలిపారు. ఇలా గత కొన్ని రోజులుగా రేషన్ బియ్యం దందా నడిపిస్తున్నట్లు నిందితులు పోలీసుల విచారణలో తెలిపారని అన్నారు. అయితే అనిల్ కుమార్ కారులో ముందస్తు పోలీసుల తనిఖీలను పరిశీలిస్తూ వెనుక బియ్యం డ్రైవర్ కు సమాచారం ఇస్తూ గుట్టు చప్పుడు కాకుండా బియ్యాన్ని వాహనాల ద్వారా తరలించి విక్రయిస్తున్నట్లు విచారణలో తేలిందన్నారు. పిడిఎస్ బియ్యం విక్రయించిన చెల్పూర్ కు చెందిన రేషన్ డీలర్ షహనా సుల్తానా, అందుకు సహకరించిన రహీం, ట్రాలి డ్రైవర్ అనిల్ కుమార్ లను అరెస్టు చేయగా మరో ముగ్గురు రేషన్ బియ్యం బ్రోకర్లపై కేసు నమోదు చేసి అరెస్టు చేసిన వారి వద్ద నుండి సెల్ ఫోన్, పదివేల నగదు, మహేంద్ర ట్రాలీ వాహనాన్ని సీజ్ చేశామన్నారు. రేషన్ బియ్యాన్ని పట్టుకొనడంలో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ సాంబయ్య, ఐడి పార్టీ పోలీసులు అవినాష్, కుమార్ మొండయ్య లను అభినందిస్తూ సీపీకి రెకమండ్ చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో హుజురాబాద్ టౌన్ ఇంచార్జీ సిఐ బి. సంతోష్ కుమార్, ఎస్ఐ సాంబయ్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.






# తమ్ముడిని కాపడబోయి అన్న మరణం

**సూర్య ఇబ్రహీంపట్నం**



మండలం లోని ఎస్సారెస్పీ కెనాల్ లో శనివారం రోజున మృతదేహం లబ్యమయ్యింది. వివరాల్లోకి వెళితే మృతుడు రొయ్యల గణేష్ తండ్రి లక్ష్మీనారాయణ తిమ్మాపూర్ గ్రామం, మోర్తాడ్ మండలం కు చెందిన వ్యక్తి శుక్రవారం రోజున ఉదయము పదకొండు గంటలకు, అతని తమ్ముడు అవసరం నిమిత్తం తిమ్మాపూర్ గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ లో నీళ్ల కోసమని దిగగా ప్రమాదవశాత్తు కాలు జారి పడగ తమ్ముడిని కాపాడబోయి అన్న గణేష్ అట్టి నీళ్లలో కొట్టుకు పోయినాడు. శనివారం రోజున ఉదయము తొమ్మిది గంటలకు ఇబ్రహీంపట్నం గ్రామ శివారులోని SRSP కెనాల్ లో మృత్యుదేహం లబ్యమవ్వగా అట్టి మృత్యుడి తల్లి రొయ్యల గోదావరి భర్త లక్ష్మీనారాయణ ఫిర్యాదు ఇవ్వగా ASi రామయ్య కేసు నమోదు చేసి శవపంచనామ నిర్వహించనైనదని తెలిపారు.

# ఎస్ బిఐ ఏటీఎంలో చోరీ

**-గ్యాస్ కట్టర్‌తో కోసి రూ.27.75 లక్షలు ఎత్తుకెళ్లిన దుండగులు**

**సూర్య-గోదావరిఖని:**



ఇక్కడి ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌతమి నగర్ లో గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్‌బీఐ) ఏటీఎంను గుర్తుతెలియని దుండగులు గ్యాస్ కట్టర్‌తో కోసి డబ్బులు ఎత్తుకెళ్లారు. వివరాల్లోకి వెళితే శనివారం ఉదయం రెండు గంటల సమయంలో కారులో కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు గౌతమి నగర్ లోని ఎస్ బిఐ ఏటీఎం సెంటర్ లోకి చొరబడి సిసి కెమెరాల పై స్ప్రే చల్లి గ్యాస్ కట్టర్లతో ఏటీఎం ను కత్తిరించి నగదును లూటీ చేసినట్లు తెలుస్తోంది. రూ.27.75 లక్షల నగుదును దొంగలు ఎత్తుకెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. అయితే ఈ ఘటనకు ముందుగా పట్టణ శివారులోని గంగానగర్ లో గల మరొక ఏటీఎంలో సైతం దొంగతనానికి పాల్పడగా, అక్కడ అలారం మోగడంతో వెనుతిరిగిన దొంగలు తిరిగి గౌతమి నగర్ లో చోరీకి పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై ఎన్టీపిసి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# వ్యక్తిపై కత్తితో దాడి

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల మండలం సంగం గ్రామంలో శనివారం రాత్రి ఓల్లేపు శ్రీనివాస్, సుర వెంకటల మధ్య తాగునీటి పైప్లైన్ విషయంపై గొడవ జరిగింది. ఈ క్రమంలో సురా వెంకటి కత్తితో శ్రీనివాస్ పై దాడి చేశాడు. శ్రీనివాసు ను వెంటనే కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం జగిత్యాల ఏరియా ఆసుపత్రికి తరలించారు.



# మోడల్ లేఅవుట్‌ను సిద్ధం చేయాలి

**- పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలి..**

**- సమీక్ష సమావేశంలో కలెక్టర్ అనురాగ్ జయంతి**

**సూర్య వేములవాడ టౌన్**



వేములవాడ నియోజక వర్గంలోని తిప్పాపూర్, మారుపాకలోని 32 ఎకరాల్లో మోడల్ లేఅవుట్ ను సిద్ధం చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. వేములవాడ ఆర్ డి ఓ, మున్సిపల్ కమిషనర్ తో జిల్లా సమీకృత కార్యాలయల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ఆయా గ్రామాల్లో 32 ఎకరాలలో మోడల్ లేఅవుట్ లో పూర్తిస్థాయిలో రోడ్డు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలు నాణ్యతతో నిర్మించాలని ఆదేశించారు. ఈ లేఅవుట్ కోసం భూమిని ఇస్తున్న వారికి అదే డెవలప్మెంట్ లేఅవుట్ లో ఇవ్వాలని, దీనికోసం ఏర్పాట్లు చేయాలని వేములవాడ ఆర్ డి ఓ, మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఈ సందర్భంగా ఆ స్థలం మ్యాప్ ను పరిశీలించారు. సమావేశం లో వేములవాడ ఆర్ డి ఓ మధుసూదన్, కమిషనర్ అన్వేష్, తహశీల్దార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో వరుస దొంగతనాలు.. భయాందోళనలో ప్రజలు...

**- నిమ్మపల్లిలో రెండు ఇండ్లలో చోరీ.. - 52 వేల నగదు, అర తులం బంగారం అపహరణ...**

**- చోరీ జరిగిన ఇంట్లో పరిశీలిస్తున్న డీఎస్పీ నాగేంద్ర చారి, ఎస్సై ఆంజనేయులు**

**సూర్య కోనరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలోని పలు గ్రామాలలో జరుగుతున్న వరుస దొంగతనాలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. తాళం వేసిన ఇండ్లే టార్గెట్‌గా దొంగలు వరుస దొంగతనాలకు పాల్పడుతు న్నారు. మండలంలోని మంగళపల్లి, మర్తనపేట గ్రామాలలో జరిగిన దొంగతనాలను మరువక ముందే శనివారం వేకువ జామున నిమ్మపల్లి గ్రామంలోని మొగులోజు లక్ష్మీరాజం ఇంటి తాళాలు పగలగొట్టి 50వేల నగదు అర తులం బంగారం,చింతా గంగవ్వ ఇంటిలో 2000వేల రూపాయల నగదును ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలిపారు. సంఘటన స్థలానికి వేములవాడ డిఎస్పి నాగేంద్ర చారి, చందుర్తి సిఐ కిరణ్ కుమార్,కొనరావుపేట ఎస్సై ఆంజనేయులు చేరుకొని డాగ్ స్క్వాడ్ బృందంతో ఘటన స్థలాన్ని పరిశీలించి, అనంతరం ఫింగర్ ప్రింట్స్ సేకరించారు.బాధితులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మొగులోజు లక్ష్మీరాజం అతని కుమారుడు వంశీ ఎల్లారెడ్డిపేట మండలంలోని అల్మస్పూర్ గ్రామంలో లక్ష్మీరాజం తమ్ముని ఇంటి వద్ద పని ఉండడంతో శుక్రవారం వెళ్లారు.లక్ష్మీరాజం భార్య అరుణ ఇంట్లో ఒంటరిగా ఉండలేక పక్కవా రింట్లో నిద్రించడానికి వెళ్ళింది. అసలే ఊరికి చివరగా ఉన్న ఇండ్లు తాళం వేసి ఉండడంతో అదునుగా భావించిన దొంగలు పదునైన ఇనుప రాడ్ తో తాళం పగలగొట్టి ఇంట్లోకి వెళ్లి వారి దాచుకున్న నగదు ఎత్తుకెళ్లారని బాధితులు తెలిపారు. అనంతరం వేములవాడ డిఎస్పి నాగేంద్ర చారి సంఘటన స్థలాన్ని పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ మండలంలోనీ మంగళపల్లి, మర్తనపేట నిమ్మపల్లి గ్రామాలలో జరిగిన మూడు దొంగతనాలు అన్ని కూడా ఊరికి చివరగా తాళం వేసి ఉన్న ఇండ్లనే టార్గెట్ గా చేస్తూ దొంగతనాలకు పాల్పడుతు న్నారని, ఇప్పటినుండి గ్రామాలలో యువతతో గ్రామ రక్షక దళాలను ఏర్పాటు చేసి రాత్రికాల సమయంలో గస్తీ కాసేలా ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్రతి గ్రామ పోలీస్ అధికారితో గ్రామానికి చివర ఉన్న ఇండ్లలో నివసిస్తున్న ప్రజలను అప్రమత్తం చేస్తామని దొంగతనాలు జరగకుండా నిరంతరం పెట్రోలింగ్ చేస్తూ, పటిష్ట చర్యలు చేపడతామని ఆయన తెలిపారు.

# ఉత్పాదక రంగాలకు కేటాయింపులు లేవు

## - సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ఈరోజు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్, తెలంగాణ ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా, ఉత్పాదక రంగాలకు తగిన నిధులు కేటాయించలేదని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి అన్నారు. బడ్జెట్లో జి ఎస్ డి పి పెరిగినట్టు చూపిన ఆర్థిక వృద్ధిరేటు మాత్రం తగ్గడం విచారకరం.ముఖ్యంగా వ్యవసాయ వృద్ధిరేటు తగ్గడం, దీనికి కారణం లేటు వర్షాలు పేర్కొనడం శోచనీయం. సరైన కారణాలు చూపలేదని అన్నారు.నీటి సరఫరా వాణిజ్యం గ్యాస్ విద్యుత్ రెస్టారెంట్లు రైల్వేలు హోటల్ రంగాల్లో గణనీయమైన తగ్గుదల ఉందని బడ్జెట్లో పేర్కొనడం ఆలోచించదగింది. 6 గ్యారంటీలో అమలుకై నిధుల కేటాయింపులు అర కొరగానే చేశారు. ఇలా అయితే ఆరు గ్యారెంటీలు అమలు అటకెక్కే పరిస్థితి ఉంటుంది. కేవలం 53,196 కోట్లు మాత్రమే కేటాయింపులు చేశారు.ఎన్నికలకు ముందు వివిధ రకాల డిక్లరేషన్లు ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం అందుకు తగ్గట్టుగా నిధులు కేటాయించలేదు. 2 లక్షల రూపాయల రైతు



రుణమాఫీకి నిధులు కేటాయింపులు లేవు. ఎప్పుడు మాఫీ అవుతుందో తెలియదు. రబీ సీజన్ రైతుబంధు డబ్బులు ఇంకా రైతులకు అందజేయలేదు. కేవలం వ్యవసాయ శాఖకు 19,746 కోట్లు కేటాయించారు. వైద్య రంగాన్ని నిర్లక్ష్యం చేశారు. కేవలం 11500 కోట్లు మాత్రమే కేటాయించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల పర్మినెంట్ వుసే లేదు.ఎన్నో ఆశలతో ఎదురుచూసిన రాష్ట్ర ప్రజలకు నిరాశే ఎదురైందని అన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**సూర్య ముస్తాబాద్**



ముస్తాబాద్ మండలము నామపూర్ మోడల్ స్కూల్ లో చదువుకుంటున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం సరిగా లేదని,పిర్యాదు మేరకు బి ఆర్ఎస్ వి మండల అధ్యక్షులు నవాజ్ అధ్వర్యంలో మోడల్ స్కూల్ ను సందర్శించించారు.మోడల్ స్కూల్ లో సరియైన బోజనము పెట్టడము లేదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యార్థులకు నాణ్యమైన బోజనము అందించామని,కాంగ్రెస్ ప్రభుత్వము విద్యార్థుల పట్ల తమ వైఖరిని మార్చుకోవాలని,విద్యార్థులకు మంచి నాణ్యమైన బోజనము అంది చలాని, ఏంఇఓ కు పిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడము,చాలా బాధాకరమని, మరో పది రోజులలో తగిన చర్యలు తీసుకోక పోతే మండలములో ఉన్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వి మండల అధ్యక్షులు ఎండి నవాజ్, పట్టణ అధ్యక్షులు చిలువేరి ప్రశాంత్, భాను, ఆదిత్య, నవీన్, ఆనంద్, శరత్,సునీల్, అజయ్, రంజిత్,రతీష్,తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థలో సర్వే అధికారుల బదిలీ

**సూర్య సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేసే ఇద్దరు సర్వే అధికారులను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఆర్జీ-3 డివిజన్ లో పనిచేసే సర్వే డీజీఎం మహమ్మద్ జైనులబద్దీన్ ను కార్పొరేట్ కు, భూపాలపల్లి డివిజన్ కేటీకే ఓసిపి-3 లో పనిచేసే సూపరిండెంట్ సర్వే ఆఫీసర్ డి. జనార్ధన్ రెడ్డి ని ఆర్జీ-3 డివిజన్ కు బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది.

## మాచారయ్యకు జిఎంగా పదోన్నతి

**సూర్య సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో పని చేస్తున్న ఓసీపీల ఏజీఎం జి ఎస్ ఎస్ యన్ మాచారయ్య కు జిఎం గా పదోన్నతి కల్పిస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేశారు. కార్పొరేట్( స్టోర్స్) లో పనిచేస్తున్న జిఎం శేష కుమార్ 31.01.2024 పదవి విరమణ పొందారు. ఈయన స్థానంలో జి ఎస్ ఎస్ యన్ మాచారయ్య కార్పొరేట్( స్టోర్స్) జిఎం గా విధులు నిర్వహించనున్నారు.

## రాష్ట్ర స్థాయి ఉపన్యాస పోటీలకు భూపతిపూర్ విద్యార్థిని ఎంపిక.

**సూర్య,రాయికల్**



జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని జగిత్యాల లో శనివారం నిర్వహించిన జిల్లా స్థాయి ఉపన్యాస పోటీలలో రాయికల్ మండలం భూపతిపూర్ ఉన్నత పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న బొడ్డుపల్లి రక్షిత ప్రథమ స్థానం సాధించి,రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయిందని ప్రధానోపాధ్యాయురాలు యు.వి రమణి తెలిపారు.రాష్ట్ర స్థాయి కి ఎంపికయినా రక్షిత ను,మార్గదర్శనం చేసున్న ఉపాధ్యాయుడు బొల్లె చిన్నయ్య ను సైన్స్ ఉపాధ్యాయులు కలువకోట కార్తిక్,తోట శంకరయ్య లను అభినందిచారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు గంగాధర్,మహేష్, తిరుమల,గంగారాజాం, శ్రీనివాస్, నర్సయ్య, లు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా

**సూర్య వేములవాడ**

ఈనెల 12 న జరుగనున్న వేములవాడ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఎన్నిక తాత్కాలికంగా వాయిదా పడింది. ఈ మేరకు శనివారం సాయంత్రం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఉత్తర్వుల మేరకు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా వేశారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకూ వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా ఉంటుందని అధికారులు తెలిపారు. గత కొద్ది రోజులుగా భారస సభ్యులు క్యాంపు నిర్వహిస్తున్నారు. తాజా ప్రకటనతో వారు తిరిగి రానున్నారు.

## సర్పంచ్ కు ఘన సన్మానం

**సూర్య -కోరుట్ల**



మండలంలోని యూసుఫ్ నగర్ గ్రామ సర్పంచ్ తుకారాం గౌడ్, ఉప సర్పంచ్ ఎస్ఎంసి చైర్మన్ రాజులకు శనివారం హైస్కూల్లో మండల విద్యాధికారి గంగుల నరేష్, ఉపాధ్యాయ బృందం శనివారం ఆయనను పూల మాలలు ,శాలువాలతో సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు .ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అందరు బాగుండాలి అందులో నేనుండాలి అని కోరుకుంటున్నానని సర్పంచ్ అన్నారు .అలాగే గ్రామంలో పాఠశాలకు సర్పంచ్ చేసిన సేవలను కొనియాడారు.

## ల్యాబ్ టెక్నీషియన్స్ జిల్లా ఉపాధ్యక్షులు గా సంతోష్

**సూర్య, రాయికల్**



జగిత్యాల జిల్లా ల్యాబ్ టెక్నీషియన్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులుగా మొసరపు సంతోష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.రాయికల్ ప్రభుత్వ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ గా విధులు నిర్వహిస్తున్నారు. అలాగే రాయికల్ కు చెందిన ఉమారాణి సైతం జిల్లా ఉపాధ్యక్షురాలుగా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా శ్రీధర్,రాజమణి ఎన్నికయ్యారు. కాగా వీరి ఎంపిక పట్ల పలువురు వైద్య సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియజేశారు.

## ఉరి వేసుకొని యువకుడు మృతి

**సూర్య మల్యాల**



మల్యాల మండలం ఓబులాపూర్ గ్రామానికి చెందిన రొట్టె శ్రీధర్ 26అనే యువకుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు రొట్టె శ్రీధర్ గత కొన్ని రోజులు నుంచి అనారోగ్యంతో బాధపడుతూ మానసికంగా గుర్రై శనివారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరి లేని సమయంలో ఇంట్లో ఫ్యాన్ కు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. తల్లిదండ్రులు పొలం పనులకు వెళ్లి తిరిగి ఇంటి వద్దకు చేరుకొని తలుపులు తెరిచి చూడగాఫ్యానుకు ఉరేసుకున్నట్టు తెలిపారుమృతుడి తండ్రి రొట్టె రాజం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.

## విద్యార్థులకు యూనిఫామ్ అందజేత

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలంలోని లక్కారం ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పిల్లలకు యూనిఫామ్ అందజేయడం జరిగింది. కూరాకుల అశోక్ నాన్నగారి జ్ఞాపకార్థం లక్కారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలకు యూనిఫాంలు అందజేశారు. కూరాకుల అశోకుని గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంజల సాయిలు గౌడ్, బర్ల చంద్రమౌళి, గాజనవేన కుమార్ యాదవ్, సంకె సురేష్, కిలిశెట్టి రమేష్, బర్ల సధన్, నగ్రా సతీష్ యాదవ్, మాజీ సర్పంచ్ అగ్గిమల్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ట్రాన్స్ పార్మర్ ను ప్రారంభించిన సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి

**సూర్య ముస్తాబాద్**



రైతులకు విద్యుత్ ను అందించాలనే లక్ష్యంతో సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి నూతన ట్రాన్స్ ఫార్మర్ ను ముస్తాబాద్ మండలము నామాపూర్ గ్రామములో ప్రారంభించారు. ఈ కార్యక్రమములో రామిరెడ్డి పల్లె సర్పంచ్ పోచయ్య,మాజీ ఉప సర్పంచ్ వెంకటేశ్వర్ రావు,సుధాకర్ రావు,గ్రామ రైతులు,సెస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థుల ఉత్తేజానికి విరాళం

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని రామాజీపేట్ ఉన్న త పాఠశాల పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం ప్రత్యేక తరగతుల నిర్వహణ సందర్భంగా వారికి ఉత్తేజం అల్పాహారానికై ఇదే గ్రామానికి చెందిన ప్రస్తుతం జగిత్యాలలో వుంటున్న సామాజిక కార్యకర్త, వ్యాపార వేత్త అయిలేని కృష్ణారెడ్డి విద్యార్థుల అల్పాహారానికై పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్, ఆర్.యు.పి.పి.టి జగిత్యాల జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వేల్పుల స్వామి యాదవ్ లకు నగదు విరాళం అందజేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలకు దాతల, గ్రామస్థుల సహకారం అభినందనీయమని, దాత అయిలేని కృష్ణారెడ్డి ని, దాతను ప్రోత్సహించిన పాఠశాల హిందీ పండిట్ వేల్పుల స్వామి యాదవ్ లను అభినందించారు.

## రాములోరిని దర్శించుకోనున్న బల్మూరి

**సూర్య, ఇల్లందకుంట**



ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ ఇటీవల ఎమ్మెల్సీ గా ఎన్నికైన సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గం లో అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానాన్ని ఆదివారం సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకొనున్నారు. ఈ సందర్భంగా ఇల్లందకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇంగిలే రామారావు, ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు పసునూటి అన్వేష్, మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొననున్నారు.

## భయాందోళనకు గురికావద్దు

### - పుకార్లను ప్రచారం చేయవద్దు - మంథని ఎస్ఐ సిహెచ్ కిరణ్ కుమార్

**సూర్య మంథని**



మంథని పట్టణం మండల ప్రజలు భయాందోళనలకు గురికా వద్దని, పిల్లలను ఎత్తుకుపోయే మూట తిరుగుతుందని పుకార్లను నమ్మవద్దు అలాగే ప్రచారం చేయవద్దని మంథని ఎస్ఐ కిరణ్ కుమార్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సోషల్ మీడియాలో ఇటీవలే వస్తున్నటువంటి వదంతాలు నమ్మి, ప్రజలు భయభ్రాంతులకు గురికా వద్దని ఆయన తెలిపారు. చుట్టుపక్కల ప్రాంతాలలో ఎవరైనా అనుమానితులుగా సంచరించినట్లయితే వెనువెంటనే 100 కు లేదా 8712656529 నెంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు. పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడు ప్రజలకు రక్షణగా ఉందని, అనవసరపు భయాందోళనలు చెంది ఇతరులను కూడా భయభ్రాంతులకు గురి చేయవద్దని ఆయన కోరారు. పెట్రోలింగ్ సిబ్బంది ఎప్పటికప్పుడు మంథని మొత్తం పహారా కాస్తున్నారని ఆయన వివరించారు

## ఎన్నారై పాలసీ గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయాలి

### - సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వినతి

**సూర్య జగిత్యాల**

ఉత్తర తెలంగాణలో ఎక్కువ మంది నిరుద్యోగ యువత గల్ఫ్ దేశాలపై ఆధారపడి ఉన్నారని, వారి సంక్షేమం కోసం కాంగ్రెస్ ఎన్నికల ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానం మేరకు సమగ్ర ఎన్నారై పాలసీ, గల్ఫ్ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి శనివారం శాసన సభ ఆవరణలో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డికి ఒక వినతిపత్రం అందజేశారు. గల్ఫ్‌లో మరణించిన వారి కుటుంబాలకు గత కాంగ్రెస్ ప్రభుత్వం ఒక లక్ష రూపాయల ఎక్స్ గ్రేషియా ఇచ్చిందని, శంషాబాద్ విమానాశ్రయం నుండి స్వగ్రామానికి మృతదేహాన్ని తీసుకెళ్లడానికి ఉచిత అంబులెన్స్ సేవలను అందించిందని పేర్కొన్నారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి టీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్ళలో ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. టిపిసిసి ఎన్నారై సెల్ చైర్మన్ డా. బిఎం వినోద్ కుమార్ ఇతర నాయకులు ఇదివరకే ఈ విషయాన్ని మీ దృష్టికి తెచ్చారని జీవన్ రెడ్డి వివరించారు.

# పీవీ చిత్రపటానికి ఘనంగా నివాళి

**సూర్య-గోదావరిఖని:**



తెలుగు ఠీవి అయిన పీవీ.నరసింహారావుకు దేశ అత్యున్నత పౌర పురస్కారాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని పురస్కరించుకొని శనివారం పట్టణంలోని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కార్పొరేటర్ కొలిపాక సుజాత హాజరై మాట్లాడుతూ పండితుడు, రాజనీతిజ్ఞుడు అయిన పీవీ నరసింహారావు దేశానికి పలు హోదాల్లో సేవలు అందించారని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, ఎంపీగా, అసెంబ్లీ సభ్యుడిగా ఎన్నో ఏళ్లు బాధ్యతలు నిర్వర్తించారని, దేశం ఆర్థికంగా పురోగమించడానికి ఆయన దార్శనిక నాయకత్వం ఉపయోగపడిందని వ్యాఖ్యానించారు. దేశాభివృద్ధికి పీవీ నరసింహారావు పటిష్ఠమైన పునాదులు వేశారని, సరళీకరణ విధానాలతో ప్రపంచ మార్కెట్లకు పీవీ తలుపులు తెరిచారని గుర్తుచేసుకున్నారు. అలాగే భారత విదేశాంగ విధానానికి, భాషకు, విద్యారంగానికి ఆయన సేవలు అపారమైనవని చెప్పుకొచ్చారు. ప్రతి తెలుగు వారు గర్వపడే సమయం ఇది అని, పీవీ నరసింహారావు తెలుగు వారు.. తెలంగాణ వారు... ఉమ్మడి కరీంనగర్ జిల్లా వంగర వాసి. మంథని నుంచి రాజకీయ ప్రస్తానం మొదలు పెట్టి నిజాయితీ, నిబద్ధత, రాజకీయ పరిణితి, సమాజ సేవలో నిత్యం కృషి చేస్తూ దేశానికి ప్రధానిగా ఎదిగిన వ్యక్తి ఇప్పుడు భారత రత్న పురస్కారం లభించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. పీవీ అడుగు జాడల్లో నడుస్తూ వారి ఆశయ సాధనలో పాల్గొనాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాయకులు సుతారి లక్ష్మణ్‌బాబు, బొమ్మక రాజేష్, కొలిపాక మల్లయ్య, కొప్పుల శంకర్, నాయిని ఓదెలు, కళ్యాణి సింహాచలం, గట్ల రమేష్, మాలెం మధు, అనుమ సత్యనారాయణ, ఎండీ యాకూబ్, నజీమోద్దీన్, కౌటం సతీష్, పంజా శ్రీనివాస్, కుడిదెల శివ, ఆడెపు రవి, శివశంకర్‌బాబు, ఉదయ్‌రాజ్, గడ్డం శేఖర్, ఫజల్, కనకలక్ష్మి, చెరుకు శంకర్ తదితరులతో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## పివికి భారత రత్న ప్రకటించడం పట్ల హర్షం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



తెలంగాణ ముద్దుబిడ్డ, భారత మాజీ ప్రధాని, దేశ ఆర్థిక సంస్కరణలు చేసినటు వంటి మహానుభావుడు సర్వీయ పివి నరసింహ రావుకు భారత రత్న ప్రకటించడం పట్ల కాల్వ శ్రీరాంపూర్ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం ఎంపీపీ నూనేటి సంపత్ మాట్లాడుతూ భారతదేశం గొప్ప పురోగతిలో ముందున్నదంటే ఆనాడు పివీ భారత దేశ ప్రధానిగా ఎన్నో త్యాగాలు చేసి, దేశ అభివృద్ధి కోసం సంస్కరణలకు పునాది వేసినటువంటి మహానుభావుడు అన్నారు. బహుబాషా కోవిదుడుగా పేరు తెచ్చుకోవడమే కాకుండా అన్ని రంగాల్లో రాణించిన పివి మన ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాస్తవ్యులు కావడం మన జిల్లాకే ఎంతో గర్వకారణ మన్నారు, గత కొన్నేళ్లుగా ఎదురు చూస్తున్నటువంటి ఈ మహత్కార్యం ఈనాడు నెరవేరడం గొప్ప విషయమని ఈ సందర్భంగా పీవీకి భారతరత్న పురస్కారానికి ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన చారి, ఎంపీ ఓ సుదాటి గోవర్ధన్, మాజీ మార్కెట్ చైర్మన్ జిన్నా రామచంద్ర రెడ్డి, మాజీ సర్పంచ్ తీగల స్వప్న నాగరాజు,ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య, ఏ ఈ జగదీష్, సూపరిండెంట్ పోలు సురేష్, సీనియర్ అసిస్టెంట్ రవికుమార్, కార్యదర్శులు సంతోష్ రెడ్డి, సిబ్బంది సతీష్, సంపత్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయింపుల పెరుగుదల హర్షనీయం

**- యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను శనివారం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయింపులు గతం కంటే పెరగడాన్ని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ స్వాగతించారు. 275891 కోట్ల బడ్జెట్ లో 21389 కోట్లు విద్యారంగానికి కేటాయించారు. ఇది 7.75%. గత సంవత్సరం 6.7% మాత్రమే కేటాయించారు.పాఠశాల విద్యకు 17931.42 కోట్లు (గత సం. 16092 కోట్లు)ఉన్నత విద్యకు 2959.10 కోట్లు ( 3001 కోట్లు).సాంకేతిక విద్యకు 487.64 కోట్లు కేటాయించారు. మొత్తంగా విద్యారంగానికి కేటాయింపులు పెరిగినప్పటికీ కాంగ్రెస్ మానిఫెస్టోలో పేర్కొన్నట్లుగా 15% కెటాయించలేకపోయారు. అయితే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ గురుకుల విద్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణానికి నిధులు కెటాయించటం హర్షణీయం. మెగా డియస్సీ నిర్వహించాలని, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు, అన్ని పాఠశాలల్లో డిజిటల్ క్లాస్‌రూమ్‌లు ఏర్పాటు చేస్తామని నిర్ణయించటం ముదావహం. ప్రతి మండలంలో అత్యాధునిక సౌకర్యాలు, అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటుకు రూ.500 కోట్లు ప్రతిపాదించారు. అయితే ఈ పాఠశాలలు మండలానికి ఒకటి కాకుండా జనాభా ప్రాతిపదికన అవసరమైనచోట అదనంగా ఏర్పాటు చేయాలని. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాలలనే పబ్లిక్ స్కూల్స్ గా మార్చి అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యం

**సూర్య సిరిసిల్ల టౌన్**



రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి ప్రచారం చేపట్టాలని సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్రెడ్డి పిలుపునిచ్చారు.సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా సిరిసిల్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలపై కార్యకర్తల నుండి అభిప్రాయాలను సేకరించారు. అనంతరం సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గతంతో పోలిస్తే ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పట్టణంలో మెరుగుపడిందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి ఎవరైనా పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకొని తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీకి గిఫ్ట్ గా ఇవ్వాలని పిలుపు నిచ్చారు.కాంగ్రెస్ పార్టీలో కొత్త పాత అనే భేదం లేకుండా అందరూ కలిసికట్టుగా రానున్న ఎన్నికల్లో మన సత్తాను చాటాలని,ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి ఆరు గ్యారెంటీలు అమలుపై ప్రచార నిర్వహించాలని కేకే పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగీతం శ్రీనివాస్,గడ్డం నరసయ్య,ఆకునూరి బాలరాజు, కాముని వనిత,వెలుముల స్వరూప,యేళ్ళ లక్ష్మీనారాయణ, వైద్య శివప్రసాద్, కల్లూరి చందన, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చటగా మూడోవసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీకావాలి

**- ప్రజాహిత యాత్ర భాగంగా కొండగట్టు అంజన్న ను దర్శించుకున్న కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్**

**సూర్య మల్యాల**



ముచ్చటగా మూడోవసారి ప్రధాని మంత్రి నరేంద్ర మోడీ కావాలని కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్అన్నారు శనివారం ప్రజాహిత యాత్ర భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారినిదర్శించుకున్నారు ఈ సందర్భంగాఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికే ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా ప్రాతికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో హైదరాబాద్ తో పాటు17 ఎంపీ స్థానాలనుబిజెపి గెలుస్తుందని అన్నారు గత బి ఆర్ఎస్ ప్రభుత్వం ఆలయాలకు ప్రకటించిన నిధులు ప్రకటనకే మాత్రం అయ్యాయి అన్నారు తెలంగాణ రాష్ట్రంలో అందరూ రాముని వారసులేఅన్నారుఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు బిజెపి మండల అధ్యక్షులు నేరెళ్ల శ్రావణ్ బిజెపి నాయకులు బొట్ల ప్రసాద్ ముదిగంటి రాజు రెడ్డి కొక్కెర మల్లేష్ యాదవ్ కేలేటి రమేష్ జనగం రాములుతదితరులు పాల్గొన్నారు

## జాతర పనులను పరిశీలించిన ప్రజా ప్రతినిధులు, అధికారులు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**





కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేటలో నిర్వహించే సమ్మక్క సారలమ్మ జాతర పనులను శనివారం ప్రజాప్రతినిధులు అధికారులు పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు అన్ని వసతులు కల్పించాలని కమిటీ సభ్యులకు గ్రామస్తులకు సూచించారు. జాతర జరిగే స్థలాన్ని పరిశీలించి తాగునీరు విద్యుత్ దీపాల ఏర్పాటు, స్నానాల గదులు, రహదారి మరమ్మతు పనుల ఏర్పాట్లను పరిశీలించారు. జాతరలో ఏర్పాటు చేసే వసతులను కమిటీని అడిగి తెలుసుకుని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిటీకి సూచించారు. జాతర పనులను పరిశీలించిన వారిలో ఎంపీపీ నూనేటి సంపత్, జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, తహసిల్దార్ జాహేద్ పాషా, ఎంపీడీవో రామ్మోహన చారి, ఎస్సై టి శ్రీనివాస్, ఎంపీ ఓ సుదాటి గోవర్ధన్, ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య, ఏ ఈ జగదీష్, ఈ కార్యక్రమంలో జాతర కమిటీ చైర్మన్ ఉయ్యాల అశోక్, అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉయ్యాల సుమన్, మాజీ సర్పంచ్ సిరికొండ కొమురయ్య, మాజీ ఎంపిటిసి పోచాల సదానందం, జాతర కమిటీ వైస్ చైర్మన్ మూల రాజు, కోశాధికారి కెక్కెర్ల రాజమల్లు, అభివృద్ధి కమిటీ కోశాధికారి రామిడి వెంకట్ రెడ్డి,కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఉయ్యాల నరేష్, ఉయ్యాల రాజసాబ్, తిప్పని తిరుపతి, పుల్లూరి సదానందం, పుల్లూరి రాజయ్య, పుల్లూరి రవికుమార్, పుల్లూరి సాగర్, సిరికొండ అశోక్, ఉయ్యాలసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖేలో-కూదో మౌజ్ మనావో పేరుతో ఘనంగా ఎక్స్ ప్లోరికా వార్షిక క్రీడా వేడుకలు

**సూర్య,కరీంనగర్ రూరల్**




స్థానిక నగరంలోని ఎక్స్ ప్లోరికా పాఠశాల వార్షిక క్రీడా దినోత్సవ వేడుకలు పద్మనగర్ పారమిత హెరిటేజ్ క్రీడా మైదానంలో శనివారం ఖేలో-కూదో మౌజ్ మనావో పేరిట ఘనంగా నిర్వహించారు. పారమిత విద్యా సంస్థల చైర్మన్ డా ఇ ప్రసాద్ రావు పాఠశాల పతాక ఆవిష్కరణ గావించి, పావురాలను గాలిలోకి వదిలిపెట్టి, క్రీడా జ్యోతిని వెలిగించి, క్రీడా ఉత్సవాలను ప్రారంభించారు. పాఠశాల విద్యార్థులచే వివిధ ఆటలు, డ్రిల్ కవాతులు, గౌరవ వందనం, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యకమంలో భాగంగా విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు క్రీడాపోటీలు నిర్వహించారు.క్రీడాపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు తల్లిదండ్రులకు డా ఇ ప్రసాద్ రావు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆటలు, పిల్లలకి ఎంతో శక్తిని ఇస్తాయి. ఆటలతో పాఠాలు, పాఠాలల్లో ఆటలు, పిల్లల్లో అరోగ్యాన్ని బుద్ధి బలాన్ని పెంచుతాయని. దానితో పాటు పిల్లలలో బ్యాలెన్సింగ్ చాలా మెరుగవుతుంది, నేటి సమాజంలో పిల్లల్లో చదువులతో పాటు, ఆటలు కూడా చాలా అవసరమన్నారు, ప్రతి పిల్లల్లో అవగాహన రావాలని. దాని కోసం మంచి ఆహారం, ఆరోగ్యం పై అవగాహనని పెంపొందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రశ్మిత, ప్రసూన, అనూకర్ రావు, రాకేశ్, ప్రాచీ, వినోదరావు, వి.యు.యం ప్రసాద్ , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శర్మిష్ఠ బసు , సమన్వయకర్తలు బల్వీర్ కౌర్, శ్రీనివాస్, ఉపాధ్యాయులు, పి.ఇ.టి.లు ప్రశాంత్, ప్రవీణ్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలు ఏర్పాటుకు సహకరించండి

**- -స్వా. స. వా. సంఘం జిల్లా అధ్యక్షులు బాలసాని వెంకటేశం**

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మినీ ట్యాంక్ బండ్ ఎల్లమ్మ గుండమ్మ చెరువు కట్ట పై పెద్దపల్లి చరిత్రను ప్రతిబింబించేలా దేశభక్తులు, తెలంగాణ ఉద్యమ కారుల తో పాటు ఈ ప్రాంతానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను ఏర్పాటు చేయుటకు స్థానిక ప్రజాప్రతి నిధులు, అధికారులు చొరువ చూపాలని స్వాతంత్ర్య సమర యోధులు వారసుల సంఘం జిల్లా అధ్యక్షులు బాలసాని వెంకటేశం ఒక ప్రకటనలో కోరాడు. అత్యంత సుందరంగా, పర్యాటక కేంద్రంగా రూపు దిద్దుకున్న ఎల్లమ్మ చెరువు కట్ట పై విగ్రహాలను ఏర్పాటు చేయడం తో భావితరాలలో దేశభక్తి పెంపొందించడమే కాకుండ పెద్దపల్లి చరిత్ర దశ దిశాల వ్యాపిస్తుందని అభిప్రాయం వ్యక్త పరిచాడు. ఈ నేపథ్యంలో కొందరు తమ స్వంత డబ్బులు వెచ్చించి ఈ ప్రాంత స్వాతంత్ర్య సమరయోధుల విగ్రహాలను రామడుగు శిల్ప కళ క్షేత్రం లో తయారు చేయించుకోవడం జరిగిందన్నారు. కాని అవి నెలకొల్పడం లో జాప్యం జరుతుండడం తో ఆ కుటుంబాలు ఆవేదన చెందుతున్నట్లు తెలిపాడు. ఇప్పటికైనా పెద్దపల్లి ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్దమనస్సు తో చొరువ చూపి విగ్రహాల ఏర్పాటుకు సహకరించాలని వెంకటేశం విజ్ఞప్తి చేశాడు.